నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 23, మే 2026 | 16 పేజీలు

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం అవసరం

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్గొండ, ప్రతినిధి ,ప్రభాతవార్త ,మే 22 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బైపాస్ వద్ద ఉన్న ఎంఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి

2లో...

వడగాల్పుల వేళ.. వరికోయ్యలకు నిప్పులు పెట్టొడమా!

నియంత్రణ చర్యలు చేపట్టిన అధికారులు

2 లో..

ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ ప్రచారం

వరి కొయ్యలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు

బాధ్యులపై కేసుల నమోదుకు వెనకాడేది లేదు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : తీవ్ర ఎండలు, వడగాల్పులు వీస్తున్న నేపథ్యంలో వ్యవసాయ భూముల్లోని వరి కొయ్యలకు నిప్పులు పెట్టడం తగదని అధికారులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వరి కొయ్యలకు నిప్పంటించి తగలబెడితే జరిగే ప్రమాదాలు నష్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒకవైపు పోలీస్ శాఖ అధికారులు అరవైపు అధికారులు ప్రచారం చేపట్టారు. నల్లగొండ జిల్లాలో వరి కొయ్యలను నిప్పు అంటించే సమయంలో ఒక రైతు మృతి చెందడం జరిగింది. సూర్యాపేట జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వరి కొయ్యల నిప్పు తగలబడుతూ అంటుకోవడంతో ధాన్యం బుగ్గిపాలయింది. దీంతో అప్రమత్తమైన అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయిలో రైతులతో సంభాషణ చేస్తూ వరి కొయ్యలకు నిప్పు పెడితే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారు.

నేడు యాదాద్రికి.. సీఎం రాక

వేదపాఠశాలకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి

యాదాద్రిలో సీఎం పర్యటనకు భారీ భద్రత

స్వామివారి దర్శనానికి సీఎం రేవంత్

సీఎం టూర్‌తో అలర్టయిన జిల్లా యంత్రాంగం

సీఎం పర్యటనతో కట్టుబిట్టమైన ఏర్పాట్లు

యాదాద్రిలో అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

హెలిప్యాడ్ నుంచి ఆలయం వరకు హై అలర్ట్

సీఎం రాకతో యాదాద్రిలో సందడి

2 లో..

యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనుండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ దర్శనం, ప్రతిపాదిత వేదపాఠశాల నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాల్లో సీఎం పాల్గొననున్నారు. ఈ మేరకు అధికారులు విడుదల చేసిన నిమిషానికో కార్యక్రమం ప్రకారం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

సైడ్‌లో..

సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపాలి

మహిళా సంఘాల భవనాలకు వెంటనే నిధులు మంజూరు

క్షేత్రస్థాయిలో రూ.10 లక్షలతో షేడ్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి

దివ్యాంగ పిల్లల కోసం 342 ప్రత్యేక పరికరాల పంపిణీ

కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట, మే 22 (ప్రభాతవార్త)

జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు క్షేత్రస్థాయి అధికారులు సమష్టి ఆలోచనలతో, సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి నివేదికపై స్థానిక రవి మహల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా ఎస్పీ కె. నరసింహతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా

నేడు యాదాద్రికి సీఎం రేవంత్ రాక

మొదటి పేజీ తరువాయి..

అధికారిక షెడ్యూల్ ప్రకారం సీఎం ఉదయం 9 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకోనున్నారు. అక్కడ జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలకనున్నారు. ఉదయం 9.00 గంటల నుంచి 9.05 గంటల వరకు హెలిప్యాడ్ వద్ద స్వాగత కార్యక్రమం కొనసాగనుంది. తదుపరి ఉదయం 9.15 గంటలకు ప్రతిపాదిత వేదపాఠశాల స్థలానికి చేరుకోనున్న సీఎం, అక్కడ ఎస్ఎల్ఎన్ఎస్‌డీ వేదపాఠశాల నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 9.15 గంటల నుంచి 9.45 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఇతర అభివృద్ధి పనులకు కూడా సీఎం శ్రీకారం చుట్టనున్నారు. ఈ శంకుస్థాపనకు ఉదయం 9.37 గంటలను ముహూర్త సమయంగా నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం ఉదయం 9.50 గంటలకు వేదపాఠశాల స్థలం నుంచి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి బయలుదేరనున్న సీఎం, ఉదయం 10 గంటలకు ఆలయానికి చేరుకుంటారు. అక్కడ ఉదయం 10.00 గంటల నుంచి 10.30 గంటల వరకు ప్రత్యేక దర్శనం, పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సీఎం రాక నేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు.దేవాలయ దర్శనం అనంతరం ఉదయం 10.30 గంటలకు ప్రెసిడెన్షియల్ సూట్‌కు బయలుదేరి, ఉదయం 10.40 గంటలకు అక్కడికి చేరుకోనున్నారు. అక్కడ ఉదయం 11 గంటల వరకు స్వల్ప విరామం తీసుకున్న తర్వాత తిరిగి హెలిప్యాడ్‌కు బయలుదేరతారు. ఉదయం 11.10 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుని, ఉదయం 11.15 గంటలకు అక్కడి నుంచి తిరుగు ప్రయాణం కానున్నారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్, భద్రత, ఆలయ పరిసర నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.

వడగాల్పుల వేళ... వరి కొయ్యలకు నిప్పులు పెట్టడమా!

మొదటి పేజీ తరువాయి..

ఈ నష్టాలకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ వెనకాడటం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. వరి కొయ్యలను కాల్చకుండా భూసారం కాపాడుకోవాలని సూచిస్తున్నారు. వాన పాములు, సూక్ష్మ జీవులు మంటలు నేపథ్యంలో నశిస్తాయి అన్నారు. ఎక్కువ ఎరువులు వేయాల్సి వస్తుందని దీంతో రైతుల పెట్టుబడి పెరుగుతుంది. గాలి కాలుష్యం చెందుతుంది. రహదారులపై పొగ కమ్ముకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. పర్యావరణానికి అనుకూలమైన పద్ధతులను పాటించాలని అధికారులు రైతులకు గ్రామా ల్లో అవగాహన కల్పిస్తున్నారు. తీవ్ర ఎండలకు బయటకు వెళ్ళవద్దని జిల్లా పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటికి రావద్దని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ప్లెక్సీ ల పై వివరాలను రాసి ప్రచారం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో శుక్రవారం 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. నల్లగొండ జిల్లా లో 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 43.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ప్రజలకు, రైతులకు పలు సూచనలు ఇచ్చారు. పర్యావరణ రక్షణ నిమిత్తం పంట వ్యర్థాలు కాల్చకుండా ఉండాలని ఎస్పి అన్నారు. వరి కొయ్యలు తగలబెడుతూ ఇతరులకు నష్టం కలిగిస్తే అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఎస్పీ అన్నారు. వ్యవసాయ భూముల్లో మంటలకు విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయి. దీంతో రైతులు నష్టపోతున్నారు. ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని రైతులకు ఎస్పీ సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వరి కొయ్యలకు నిప్పులు పెట్టకుండా పోలీస్ శాఖ అధికారులు చైతన్య పరుస్తున్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి , సూర్యాపేట జిల్లాలోని పలుచోట్ల వరి కొయ్యలకు నిప్పులు పెడుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాటిని నియంత్రించే చర్యలపై పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఎంతో సీరియస్ గా ఉంది. దీంతో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తమయ్యారు.

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం అవసరం

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నది , ముఖ్యంగా రైతులకు రైతు బీమా, రైతు భరోసా అలాగే 6 గ్యారంటీల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నది చెప్పారు. అయినప్పటికీ వివిధ రంగాలలో ఇంకా నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు పంటల మార్పిడికి వెళ్లాలని, దేశ,కాల , వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. రోజురోజుకు తగ్గిపోతున్న పశు సంపదను పెంచుకోవాల్సిన అవసరం ఉంది. సమస్యలు ఉత్పన్నం అయ్యేందుకు మనమే కారణం కావద్దని, సమస్యల పరిష్కారం పై లోతుగా ఆలోచించాలన్నారు. విద్య, సాగునీరు ,వైద్య రంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు, మోడల్ పాఠశాలలు ఏర్పాటు,విద్యార్థులకు యూనిఫామ్స్ ,మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నదని, అంతేకాక రానున్న విద్యా సంవత్సరం నుండి అల్పాహారం కూడా అందించనుందని తెలిపారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదని ,ఈ విషయంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. . దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తున్నామని, జూన్ 2 నాటికి జిల్లాలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ఇంకా పలు కార్యక్రమాలు. చేయాల్సి ఉందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా అనేక కార్యక్రమాలను ప్రజల దగ్గరికి తీసుకు వెళ్ళినట్లు చెప్పారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రజల కార్యక్రమాలతో అంకితమైన కార్యక్రమం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను, త్వరలో అమలు చేయనున్న కొత్త పథకం కుటుంబ జీవిత బీమా పథకాన్ని వివరించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ ఇంకా సమస్యలు ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సాధించి పరిష్కరించాలి. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ కార్యక్రమం తో పాటు, అలైవ్ ,అరైవ్ , రోడ్డు భద్రత పై తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపాలి

మొదటి పేజీ తరువాయి..

అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు మండల, జిల్లా స్థాయి అధికారులు వారికి అండగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలకు స్వంత భవనాలు లేని చోట సంబంధిత ఎంపీడీఓల ద్వారా వెంటనే ప్రతిపాదనలు పంపించాలని, అందిన ప్రతిపాదనలకు ఆలస్యం లేకుండా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 370కి పైగా మహిళా సంఘ భవనాల ప్రతిపాదనలు అందగా, అందులో ఇప్పటికే 200 భవనాలకు గ్రౌండింగ్ పూర్తి అయినట్లు వెల్లడించారు. మహిళల సౌకర్యార్థం గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 లక్షల వ్యయంతో షెడ్లు నిర్మించుకునే అవకాశముందని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా త్వరితగతిన సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్న కలెక్టర్, జిల్లాలోని 50 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు 342 ప్రత్యేక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పరికరాలను 'అలింకో' సంస్థ ద్వారా నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయించినట్లు వెల్లడించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి అధికారి, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులను గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మహిళలు, పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు, షీ టీమ్స్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు మరింత సమర్థంగా పనిచేస్తున్నాయని తెలిపారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ నరసింహ ఇతర ఉన్నతాధికారులతో కలిసి సందర్శించి సైబర్ మోసాల నివారణ, మహిళా భద్రత, రోడ్డు భద్రతపై రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమం అనంతరం మరణించిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు కలెక్టర్ కారుణ్య నియామక ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, జడ్పీ సీఈవో శిరీష, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సీపీఓ కిషన్, డీఎస్సీడీఓ దయానందరాణి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, సర్పంచులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

యాదాద్రిలో స్వామీజీల ఆగమనం

యాదగిరిగుట్ట మే 22, (ప్రభాతవార్త)

: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి తోగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీలు స్వామి అమ్మవారులను దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్లకు స్వామీజీలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కడినుండి యాదగిరి దేవస్థానం ఆధీనంలోని పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం శివాలయంలోకి వెళ్లి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు శివాలయంలోని స్ఫటిక లింగానికి కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామీజీ మాధవానంద స్వామీజీలు టెంకాయతో అభిషేకించి స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు ఆ విధంగా రెండు ఆలయాలలో స్వామీజీలు సుమారు గంటపాటు ఆలయంలో గడిపారు.

సీఎం రాకకు భారీ బందోబస్తు

యాదగిరిగుట్ట మే 22 (ప్రభాతవార్త)

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నేడు జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో శంకుస్థాపనకు హాజరయ్యే సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమానికి డీఐజీ ఆధ్వర్యంలో డిఐజి ఆధ్వర్యంలో ఒక ఎస్పి ఏడు గురు డిఎస్పీలు, 20 మంది సీఐలు,633 పోలీసులు మొత్తం 700 మంది తో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

ఒంటరి వ్యక్తులు లక్ష్యంగా దోపిడీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ముఠా అరెస్ట్

22 లక్షల విలువైన 75 గ్రాముల బంగారం, ఒక కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం

ఎస్పీ శరత్ చంద్రపవార్

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త . మే 22 జిల్లాలోని నేషనల్ హైవే వెంట ఉన్న గ్రామాల్లో ఒంటరిగా ఉన్న మహిళలు ,వ్యక్తులు, వృద్ధురాళ్లే లక్ష్యంగా దోపిడీలు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ముఠాను పోలీస్ లు అరెస్ట్ చేసారు.శుక్రవారం జిల్లా పోలీసు కేంద్రం లో ఎస్పీ శరత్ చంద్రపవార్ కేసు వివరాలు వెల్లడించారు.ఎస్పీ వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలానికి చెందిన పాకాల ధర్మతేజ,షేక్ చాంద్ పాషా, ఏపీ లోని ఎన్ టి ఆర్ కృష్ణాజిల్లా నందిగామ కు చెందిన సయ్యద్ రంజాన్ వలి లు జల్సాలకు అలవాటు పడి అందుకు కావలిసిన డబ్బులు కోసం డెకాయిట్, రాబరీ, చైన్ స్నాచింగ్‌లకు నేరాలకి పాల్పడే వారని తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలలో10 వ తేదీ రాత్రి సమయంలో అయితగోని సునీల్ తన స్నేహితుడితో కలిసి కట్టంగూర్ గ్రామ సమీపం లో రోడ్డు పక్కన బైక్ ఆపి నిలుచున్నారు.ఈ సమయంలో కారులో వచ్చిన ముగ్గురు దుండగులు వారిపై దాడి చేసి చంపుతామని బెదిరించి సునీల్ మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్‌ను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఆ ఘటనపై సునీల్ కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఉన్నతాది కారుల కు సమాచారమిచ్చి వారి ఆదేశాలతో ఎస్సై రవీందర్ కేసు నమోదు చేసారు.ఎస్పీ ఆదేశాలతో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఈ నెల 15 న కట్టంగూరులో నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానస్పదంగా ప్రవర్తించిన షేక్ చాంద్ పాషా ను అదుపులోకి తీసుకుని రాబరీ కి ఉపయోగించిన హ్యుందాయ్ వెర్నా కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తర లించినట్లు తెలిపారు.పోలీసుల విచారణలో షేక్ చాంద్ పాషా ఇచ్చిన సమాచారంతో నేరంలో పాల్గొని పరారీలో ఉన్న పాకాల ధర్మతేజ, సయ్యద్ రంజాన్ వలీ ల కోసం సిసియస్ పోలీసుల అద్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తుల కదలికలపై నిఘా ఉంచారు . నిందితులు విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వస్తున్నారని గుర్తించిన పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసిన ఇద్దరు లారీలో నుంచి దూకి పారిపోవడానికి ప్రయత్నించారు. గమనించిన పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకుని వారి వద్దనుంచి రూ.22 లక్షల విలువైన 75 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనము చేసుకుని రిమాండు కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు . పట్టుబడిన నేరస్తులు గత ఐదు సంవత్సరాలుగా ఖమ్మం, కోదాడ, సూర్యాపేట, చౌటుప్పల్ ప్రాంతాల్లో డెకాయిట్, రాబరీ, చైన్ స్నాచింగ్ లాంటి 18 నేరాల్లో నిందితులుగా ఉన్నారని వివరించారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు రాత్రి వేళల్లో ఒంటరిగా ఖరీదైన బంగారు ఆభరణాలు ధరించి బయటకు వెళ్లవద్దని, డాబాలపై ఆభరణాలతో నిద్రించవద్దని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. వరుస చోరీకేసులను ఛేదించిన సీసీఎస్ సీఐ జితేందర్ రెడ్డి, సీఐ డి. చంద్రశేఖర్ రెడ్డి, శాలిగౌరారం ఇన్‌చార్జ్ సీఐ రాఘవరావు, కట్టంగూర్ ఎస్సై ఎం. రవీందర్, ఎస్సై డి. విజయ్ కుమార్, సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు విష్ణువర్ధనగిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, వహీద్ పాషా, కానిస్టేబుళ్లు సాయి, శివరాజ్, జూనైద్, నరేశ్, నాగరాణి, అలాగే కట్టంగూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రామ్మోహన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఎండి. ముజీబ్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులను సాధించాలి

మేళ్ళచెరువు మే 22 ప్రభాతవార్త:

స్థానిక రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతుల ఆదాయం పెంపు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల విస్తరణ లక్ష్యంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే రైతు సదస్సు జరిగింది. ఈ సదస్సులో కంపాసాగర్ అగ్రికల్చర్ యూనివర్శిటీ శాస్త్రవేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో సమగ్ర పోషక విధానంతో ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సాధించి అధిక దిగుబడులను పొందాలని అన్నారు. యూరియా మరియు వివిధ రసాయనాల ఎరువులు, పురుగు మందులు, వాడకం తగ్గించాలని వరిపొలాలలో వరికొయ్యలను కాల్చడం మానుకోవాలని భూమి నేలతల్లి ఆరోగ్యం కాపాడాలని కోరారు. అధికంగా రసాయన ఎరువులు వాడడం వల్ల వరికొయ్యలను కాల్చడంవల్ల భూమిలోని సారం, పోషకాలు దెబ్బతింటున్నాయని రానురాను భూమిలో పంటకు పనికొచ్చే పోషకాలు పూర్తిగా నశించిపోతాయని అన్నారు. పచ్చిరొట్ట ఎరువులు, పశువుల ఎరువులు, మేకల, గొర్రెల ఎరువులు వాడకం వల్ల భూమిలోని భూసారం బలం వివిధపోషకాలు వెరుగుతాయని అన్నారు. భూసార పరీక్షలతో పంటలను ఎంపికచేయాలని నానో యూరియా, నానో డి.ఏ.పి.లను వాడాలని అన్నారు. డ్రోన్లు వాడకం వల్ల ఖర్చు తగ్గుతుందని అనేక ఉపాయోగాలు ఉన్నాయని తెలిపారు. సమగ్ర పోషక విధానం, భుసార పరీక్షలు, ప్రకృతి వ్యవసాయం, వేసవి దుక్కుల వలన బహుళ ప్రయోజనాల గురించి విత్తన శుద్ధితో తెగుళ్ళ నివారణ గురించి, పండ్ల తోటలలో చీడపీడల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, కూరగాయల సాగులో తెగుళ్ళు, వ్యాధుల నివారణ గురించి, సుధీర్ఘముగా వివరించారు. యూరియా వినియోగం తగ్గింపు, సమతుల్య ఎరువుల వాడకం పంట మార్పిడి, సాగునీటి ఆదా, పప్పు ధాన్యాలు, నూనే గింజలు, కూరగాయలు, అయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని, అధిక దిగుబడులు పొందేందుకు అనేక మార్గాలను శ్రద్ధగా వివరించారు. ఈ సదస్సులో ఎ.డి.ఏ. రవి, మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ, ఉపవ్యవసాయ అధికారులు మోర్రి,మేకల నాగరాజు, సతీష్కుమార్తో పాటు పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ సహచరుల సమావేశంకు హాజరు కావాలి

హుజూర్ నగర్ టౌన్, మే 22, ప్రభాతవార్త :

నేడు శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని రవి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న తెలంగాణ ఉద్యమ సహచరుల సమావేశంకు నియోజకవర్గ పరిధి లోని తెలంగాణ ఉద్యమకారులం దరూ హాజరై విజయవంతం చేయా లని నియోజక వర్గ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కార్యదర్శి యడ్ల విజయ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రం హుజూర్ నగర్ లో జరిగిన సమావేశంలో విజయ్ మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల గుర్తింపు కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి రాష్ట్ర 610 జీవో చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల నేతృత్వం లో కే కేశవరావు కన్వీనర్ గా ఏర్పా టు చేసిన కమిటీని ఆహ్వానిస్తూ హర్షం తెలుపుతున్నామన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమ పోరులో పాల్గొన్న అర్హు లైన ఉద్యమ కారులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశం లో ఉద్యమకారులు నూకల చం ద్రం, ఎన్ వెంకటేశ్ గుండోజు గోవిం దమ్మ తదితరులు పాల్గొన్నా రు.

నేరాలు-దారుణాలు

గుండె పోటుతో లారీ డ్రైవర్ మృతి

పెద్ద అడిశర్లపల్లి, 22 మే ప్రభాతవార్త:

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన నల్లగొండ జిల్లా కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారి రంగారెడ్డి గూడెం స్టేజి వద్ద శుక్రవారం నాడు చోటుచేసుకుంది.గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరలు ఇలా ఉన్నాయి. లారీ డ్రైవర్ బీజాపూర్ జిల్లాకు చెందినటు వంటి రామన్ గౌడ (46)లారీ డ్రైవర్ విఆర్ఎల్ లాజిస్టిక్ లిమిటెడ్ కంపెనీలో విధులు నిర్వహిస్తూ విజయవాడ నుంచి హుబ్లీకి వెళుతుండగా మార్గమధ్యంలో రంగారెడ్డిగూడెం స్టేజ్ దగ్గర హార్ట్ ఎటాక్ రావడం వల్ల చనిపోయినాడు మృతుని భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్సై డి నరసింహులు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో బత్తాయి తోట దగ్ధం

5 లక్షల పైగా నష్టం

పెద్దవూర, మే 22 ప్రభాతవార్త ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ల ముందే దగ్ధం అవ్వడంతో ఆ రైతులు కన్నీరు మున్నీరు అవుతున్న సంఘటన మండల పరిధిలోని బాసోని భావి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్తుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పెద్దవూర మండల బాసోని బావి తండా వాసులకు చెందిన 8 సంవత్సరాల వయసున్న బత్తాయి తోట మొత్తం కాలిపోయింది. బాసోని బావి తండాకి చెందిన మూడవత్ ధనకోటి 100 ఎకరం , మూడవత్ లక్ష్మణ్ 120 ఎకరాలు , మూడవత్ రవీందర్ 120 ఎకరాలు ఒకే కుటుంబానికి చెందిన రైతులు సుమారు దాదాపు 4 ఎకరాలు బత్తాయి చెట్లను పెంచుతున్నారు. రోజు లాగానే రైతులు బుధవారం పొలం పనులు ముగించుకొని ఇంటికెళ్లారు. ఇంతలోగా తోట పక్క భాగాన ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగులుకొని నిప్పురవ్వలు బాగా ఎండిపోయి ఉన్న కోసిన వారిపోలంలో మంటలు అంటుకున్నాయి. ఎండిపోయి ఉన్న గడ్డి విస్తృతంగా మంటలు అంటుకొని పక్కనే ఉన్న బత్తాయి తోటకు అంటుకుంది. దీంతో మంటలు చెలరేగి బత్తాయి చెట్లు, డ్రిప్పు పరికరాలు పూర్తిగా మంటలంటుకున్నాయి. విషయం తెలుసుకున్న రైతులు మంటలను ఆర్పారు. చేతికొచ్చిన బత్తాయి తోట పూర్తిగా కాలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో నెలరోజుల్లో బత్తాయి పంటకోసే సమయంలో ఇలా జరిగిందని, దాదాపు రూ. 5లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం అదుకోవాలని రైతులు కోరారు.

చేపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

నిడమనూరు ప్రభాతవార్త మే 22 చేపలు

పట్టేందుకు వెళ్లిన వ్యక్తి విద్యుత్ షాక్ మృతి చెందాడు. ఘటన ని డమనూరు మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. నిడమనూరు ఎస్సై డి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండల కేంద్రానికి చెందిన పిడుగు రాజు 40 అనే వ్యక్తి డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం డ్రైవింగ్ కు వెళ్లకుండా ఇంటి వద్ద ఉండగా, ఇంటి వెనకాల ఉన్న చె రువు అలుగు వద్దకు కరెంటు తీగతో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో పిడుగు రాజు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మృతుని భార్య సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిడమనూరు ఎస్సై డి. విజయ్ కుమార్ తెలిపారు.

జనగణన ప్రక్రియ పరిశీలన

చిలుకూరు మే 22, ప్రభాతవార్త :

చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో ఎనిమినేటర్లు చేస్తున్న ప్రక్రియను చిలుకూరు మండల ఫీల్డ్ ట్రైనర్ చందా శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు, భారతదేశ జనాభా గణన 2027 లో భాగంగా మొదటి దశ అయిన ఇండ్ల జాబితా మరియు ఇండ్ల ఘనన చిలుకూరు మండలంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఇమ్యూరేటర్ ఓపికగా ఇంటింటికి తిరిగి తాము పరిశీలించిన డేటాను అక్యురేట్ గా బీలివీ యాప్ లో నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, బేతవోలు గ్రామంలో ఎంయూరేటర్లు చేస్తున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు, ఇలా సేకరించిన విషయాలను భవిష్యత్తు ప్రణాళికలు రచించుటకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు, ప్రజలందరూ తమ తమ వివరాలను ఎంయూరేటర్లకు సక్రమంగా ఇచ్చి సహకరించాలని కోరారు.

హత్యకు దారి తీసిన సోషల్ మీడియా పరిచయాలు .యువకుడి హత్య కేసు చేదించిన పోలీసులు ముగ్గురు అరెస్ట్.....

కోదాడ, మే 22, ప్రభాతవార్త:

కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణపవరం గ్రామ శివారులో జరిగిన బలుగురి గణేష్ హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఈనెల 15న భీక్యతండ రోడ్డుకు సమీపంలోని వ్యవసాయ భూమిలో యువకుడు హత్యకు గురై మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. ఘటనపై పోలీసులు, క్లూస్ టీమ్, ప్రత్యేక బృందాలు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టాయి. దర్యాప్తులో భాగంగా గరుడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన పగిల్ల ఉదయ్ కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. పోలో యాప్ ద్వారా ఏర్పడిన పరిచయం, ఏకాంత సమయంలో తీసుకున్న ఫోటోల విషయంలో నిందితుల మధ్య విభేదాలు తలెత్తినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడు బర్రెంకుల సోమేష్ తన స్నేహితుడు ఉదయ్ కిరణ్ సహాయంతో గణేష్‌ను నిర్మానుష్య ప్రాంతానికి పిలిపించి ముందుగా రాళ్లతో దాడి చేసి, అనంతరం గొంతు బిగించి హత్య చేసినట్లు తెలిపారు. తరువాత కత్తితో గొంతు కోసినట్లు విచారణలో ఒప్పుకున్నారని చెప్పారు. కేసులో పగిల్ల ఉదయ్ కిరణ్‌తో పాటు బర్రెంకుల జ్యోతి, బర్రెంకుల సాంబయ్యలను కూడా అరెస్ట్ చేశారు. సంఘటన స్థలం నుంచి రక్తపు మరకలున్న రాయి, కత్తి, మొబైల్ ఫోన్లు, దుస్తులు తదితర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు బర్రెంకుల సోమేష్ పరారీలో ఉండగా అతని కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. సాంకేతిక ఆధారాలతో కేసును త్వరగా ఛేదించిన పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా పరిచయాల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత విభేదాలతో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని సూచించారు. సమావేశంలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్ సూచించారు. శుక్రవారం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ హెచ్చరికల మేరకు జిల్లాలో తీవ్ర ఎండలు, వేడి గాలులు వీచే అవకాశం ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన మాట్లాడారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 నుండి 04:00 గంటల మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండాలని, ఎండ సమయంలో బయట ఉన్నప్పుడు అధిక శ్రమకు దూరంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు.

ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీలు పని ప్రదేశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించిన అనంతరం కూలీలతో మాట్లాడారు. ఎండలు తీవ్రత పెరుగుతున్నందున వడగాలులు వస్తున్నందున అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి, ఏఎన్ఎం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మామిడి చెట్లు దగ్ధం

నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:



మండలంలోని బృందావనపురం గ్రామ రెవెన్యూ పరిధిలో అగ్ని ప్రమాదానికి కోదాడకు చెందిన మరల శివరామకృష్ణ ప్రసాద్ మామిడి తోటలోని మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. తోట పక్కన వరి కొయ్యలకు నిప్పంటించడంతో మంటలు వ్యాపించి మామిడి తోటకు అంటుకొని చెట్లు దగ్ధమైనట్లు బాధితుడు శివరామకృష్ణ ప్రసాద్ తెలిపారు. 300 మామిడి చెట్లకు నిప్పు అంటుకోవడంతో దగ్ధమయ్యాయి. ఫైర్ స్టేషన్ వారికి సమాచారం అందజేశామని తెలిపారు. సుమారు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు పేర్కొన్నారు. మామిడి పండ్లు, కాయలు చేతికి వచ్చే సమయంలో మామిడి చెట్లు దగ్ధం కావడంతో తీవ్రంగా నష్టపోయినట్లు శివరామకృష్ణ ప్రసాద్ తెలిపారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు...

..... కోదాడ, మే 22, ప్రభాతవార్త :

విద్యుత్ శాఖలో నిబద్ధతతో సేవలు అందించిన కందిబండ వెంకటేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆ సంఘ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏనుగుల శ్రీధర్, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. శుక్రవారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి మేడే సందర్భంగా శ్రమ శక్తి అవార్డు అందుకున్న కందిబండ వెంకటేశ్వరరావును హుజూర్నగర్ 327 యూనియన్, ఆవోప సూర్యాపేట జిల్లా సంఘం ఆధ్వర్యంలో వారికి ఘనంగా ఆత్మీయ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగ కార్మికుల సంక్షేమానికి, విధుల్లో ఆయన అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించడం గర్వకారణమన్నారు. ఆయన ఎక్కడ పని చేసినా ఆయన చేసిన సేవలు ద్వారా అక్కడి ప్రజలందరి మన్ననలు పొందారని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారి దంపతులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, ఆవోపా వ్యవస్థాపక అధ్యక్షులు గొళ్ళ చంద్రయ్య, రాష్ట్ర బాధ్యులు ఐలయ్య, నాగయ్య, 327 హుజూర్నగర్ అధ్యక్షులు సురేష్, ఆవోపా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి జనార్ధన్, ఉపాధ్యక్షులు చెన్నకేశవరావు, జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, డి ఈ వెంకట కృష్ణయ్య, ఏడీఈలు రమణా నాయక్, వెంకన్న, ఆవోపా ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, వెంపటి మధుసూదన్, గరినే శ్రీధర్, పందిరిసత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో తమ కుటుంబ ఆరోగ్య అవసరాల నిమిత్తం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఖరీఫ్ సీజన్ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో మాట్లాడారు.గత 65 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. కాబట్టి భూసారం పెరగాలంటే ఇప్పటి నుండే ప్రతి రైతు నేలకు పశువుల పెంట, చెరువు మట్టి తోలుకోవాలన్నారు. తొలకరి వర్షాలు కురవగానే జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి పచ్చి రొట్ట పంటలను సాగుచేసుకోవాలన్నారు. వరి కొయ్యకాలకు కొందరు రైతులు తెలియక నిప్పంటిస్తున్నారన్నారు. దీంతో నేలలో పంటకు, నేలకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయాన్నారు. నేల ఆరోగ్యమే పంట అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. కాబట్టి ప్రతి రైతు సహజ సిద్ధ వ్యవసాయం పై మొగ్గు చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, స్వయంసహాయక సంఘాలసభ్యులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్ తెలిపారు. ఈనెల 23న మండలంలోని రత్నవరం రైతు వేదికలో ఉదయం రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వరి కొయ్యలకు మంటలు పెట్టవద్దు

నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:

తీవ్ర ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో రైతులు వరి కొయ్యలకు మంటలు పెట్టడంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. కేతేపల్లి పోలీస్ స్టేషన్లో అగ్నిప్రమాదం జరగడానికి వరి కొయ్యలకు మంటలు పెట్టడమే కారణమన్నారు. నిప్పు పెట్టడంతో గడ్డివాములు, తోటలు, పైపులు, మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్లు, వ్యవసాయ పనిముట్లను రైతులు గృహాలకు తెచ్చుకొని భద్రపరుచుకోవాలని లేనిపక్షంలో దొంగల పాలు అవుతాయని అన్నారు. వరి కొయ్యలను కాల్చకుండా భూసారం కాపాడుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడాలని పక్కనున్న రైతుల పంటలకు నష్టం కలిగించవద్దన్నారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో రహదారులపై దట్టమైన పొగ కమ్మి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ విషయంలో రైతులు జాగ్రత్త పడాలన్నారు.

పంట వ్యర్థాలు కాలిస్తే కేసు నమోదు చేస్తాం

ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం లోని రైతులు వరి పంట కోసిన తరువాత వరి కొయ కాలు అలాగే ఇతర పంట వ్యర్థాలు కాల్చి అగ్ని ప్రమాదాలకు కారుకులైన వారి పైన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఇలా జరగకుండా రైతులు సహకరించాలని ఎస్సై దీకొండ రమేష్ కోరారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ మీరు వరి కోసిన తర్వాత వరి కోయ కాళ్ల ఇతర పంట వ్యర్థాలను కాల్చి వేసి మీ భూములను పంట సాగుకు వనికిరాకుండా చేసుకుంటూ మీ వ్యవసాయాన్ని పాడు చేసుకుంటున్నారు

ముమ్మరంగా ఇంటింటి గణన కార్యక్రమం

త్రిపురారం, మే 22. ప్రభాతవార్త:

జనగణ న 2027లో భాగం గా మే 11నుండి జూన్ 9 వరకు నిర్వహించే ఇంటింటి గణన కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు తహశీ ల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడు తూ మండలంలోని 16రెవె న్యూ గ్రామాల్లో ని 96బ్లాక్ లలో 11మంది పర్యవేక్షకుల పరిధిలో 65 మంది జనకులు తమకు నిర్దేశించిన బ్లాకులలో ఇంటింటి సర్వే నిర్వహించి నిర్దేశించిన 33 కాలంతో సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా గ ణకులు ప్రాతఃకాలంలోనే సర్వే పనులు మొదలుపెట్టి ముందుగా ఇండ్లకు కేటాయించిన నెంబర్ల ప్రకారం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే పారదర్శక నిర్వాహ ణ కొరకు గణ కులకు నిర్దిష్టమైన సమాచారం

అందించాలన్నారు. ఇప్పటివరకు సుమారు 50 శాతం జనగణన సర్వే పూర్తయినట్లు మిగిలిన సర్వేని నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జన గణన సర్వే పనులను క్షేతస్థాయిలో పరిశీలించి గ నకులకు తగు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట మండల సహాయ గణాంక అధికారి ఉమ్మడి దీపారెడ్డి ఉన్నారు.

పూర్తయిన హాస్పిటల్ ను ప్రారంభించలేని కాంగ్రెస్ అసమర్ధ ప్రభుత్వం

హాలియా, ప్రభాతవార్త,మే 22:

బిఆర్ఎస్ పార్టీ హయాంలో పూర్తయిన హాస్పిటల్ కూడా ప్రారంభించలేని కాంగ్రెస్ అసమర్ధ ప్రభుత్వం అని సాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో నిధులు మంజూరై 30 పడకల హాస్పిటల్ పనులు పూర్తయినా కూడా ప్రారంభించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. 3.5 కోట్లతో 30 పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పట్టించుకోకుండా హాస్పటల్ ను దుమ్ము దూలికి వదిలేసారు అన్నారు. హాస్పటల్ని అందుబాటులోకి తీసుకురాకపోవడంతో చుట్టుపక్కల ఐదు మండలా ల ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన హాస్పిటల్ కు కేసీఆర్ పేరు ఉంటుందని అక్కస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభోత్సవం చేయడం లేదన్నారు.

తక్షణమే పదిహేను రోజులు హాస్పిటల్ ను ప్రజలకు అంకితం చేయాలని, డాక్టర్, సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్ కబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రెక్కల ఇంద్రసేనారెడ్డి, కర్ణ నర్సిరెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, వడ్డే సతీష్ రెడ్డి, సురభి రాంబాబు, సైదాచారి, కడమంచి శీను, ముఖ్య నాయకులు, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ముమ్మరంగా ఇంటింటి గణన కార్యక్రమం

త్రిపురారం, మే 22. ప్రభాతవార్త:.

జనగణ న 2027లో భాగం గా మే 11నుండి జూన్ 9 వరకు నిర్వహించే ఇంటింటి గణన కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు తహశీ ల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడు తూ మండలంలోని 16రెవె న్యూ గ్రామాల్లో ని 96బ్లాక్ లలో 11మంది పర్యవేక్షకుల పరిధిలో 65 మంది జనకులు తమకు నిర్దేశించిన బ్లాకులలో ఇంటింటి సర్వే నిర్వహించి నిర్దేశించిన 33 కాలంతో సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా గ ణకులు ప్రాతఃకాలంలోనే సర్వే పనులు మొదలుపెట్టి ముందుగా ఇండ్లకు కేటాయించిన నెంబర్ల ప్రకారం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే పారదర్శక నిర్వాహ ణ కొరకు గణ కులకు నిర్దిష్టమైన సమాచారం

అందించాలన్నారు. ఇప్పటివరకు సుమారు 50 శాతం జనగణన సర్వే పూర్తయినట్లు మిగిలిన సర్వేని నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జన గణన సర్వే పనులను క్షేతస్థాయిలో పరిశీలించి గ నకులకు తగు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట మండల సహాయ గణాంక అధికారి ఉమ్మడి దీపారెడ్డి ఉన్నారు.

ఆర్డీవో ఆదేశాలను పట్టించుకోని అధికారులు

డిప్యూటీ సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

.చివ్వెంల, మే 22 (ప్రభాత వార్త)

: వట్టి ఖమ్మంపహాడ్ గ్రామంలో ప్రభుత్వ స్మశాన వాటిక భూమి అక్రమ పట్టా మార్పిడి వ్యవహారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మహేష్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం వట్టి ఖమ్మం పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రభుత్వ బీసీ స్మశాన వాటిక భూమిని కొంతమంది అక్రమ పద్ధతిలో పట్టా మార్పిడి చేసుకున్నారని సూర్యాపేట ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ 16న ఆర్డీవో సమక్షంలో విచారణ జరిగిందని, ఇరువైపుల వాదనలు విన్న అనంతరం మే 25కు విచారణను వాయిదా వేసినట్లు చెప్పారు. విచారణకు ముందు డిప్యూటీ సర్వేయర్, తహసీల్దార్, గిర్దావర్, మండల సర్వేయర్, జీపీవో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని ఆర్డీవో ఆదేశించారని తెలిపారు. డిప్యూటీ సర్వేయర్‌తో మాట్లాడగా మే 22న సర్వేకు వస్తామని చెప్పి, మే 18న నోటీసులు జారీ చేశారని తెలిపారు. దీంతో తాను శుక్రవారం ఉదయం 10:30 గంటల వరకు స్మశాన వాటిక వద్ద వేచి ఉన్నానని, అనంతరం ఫోన్

చేయగా ఇతర పనులు ఉన్నందున గ్రామానికి రాలేనని, మరో తేదీకి నోటీసులు ఇస్తానని తెలిపారని అన్నారు. ఆర్డీవో ఆదేశాలను సైతం పట్టించుకోకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సర్వేయర్‌పై కలెక్టర్, ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగుల ఈదయ్య, పెద్దగట్టు ఆలయ కమిటీ డైరెక్టర్ వీరబోయిన సైదులు యాదవ్, యల్కపల్లి వెంకన్న, కొండా వెంకన్న, మాజీ ఎంపీటీసీ గోగుల శ్రీను, గోగుల సురేష్, యల్కపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షునిగా సాయికుమార్ నియామకం

బీబీనగర్, మే 22 ప్రభాతవార్త:

బీబీనగర్ పట్టణ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షునిగా ఆకుల సాయికుమార్ ను శుక్రవారం నియామకం చేశారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షునిగా నియామకమైన ఆకుల సాయికుమార్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, పిట్టల అశోక్, దేవరుప్పుల పృథ్వి, దేవరకొండ శ్రీనివాస్, బద్ధం శేఖర్ రెడ్డి, కుశంగల మురళి తదితరులు ఉన్నారు

ఎస్ఐ గోపాలరావును కలిసిన మండల బిజెపి నాయకులు

పెద్దవూర, మే 22 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ ఆధ్వర్యంలో పెద్దవూర పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్ రావును మండల బిజెపి నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్గొండ జిల్లా సెక్రెటరీ ఏరుకొండ నరసింహ, మండల ఉపాధ్యక్షులు జూలకంటి మట్టారెడ్డి, రామావత్ సుమన్ నాయక్, యువమోర్చా అధ్యక్షులు కంభంపాటి రవి, రమావత్ గణేష్, జానపాటి నాగయ్య, లింగంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల స్వయం ఉపాధి అభివృద్ధికి కృషి

హాలియా, ప్రభాతవార్త,మే 22

: దివ్యాంగుల స్వయం ఉపాధి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ క్లస్టర్ పరిధిలోని హాలియా మండలంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మరియు ఎస్ ఇ ఆర్ పి ఆధ్వర్యంలో 28 మంది దివ్యాంగులకు శాంక్షన్ లెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆనంద్, సాయి తేజ, ఓంప్రకాశ్, మణికంఠ, ఎస్.ఈ.ఆర్.పి నుండి ఏపీఎం కె. లక్ష్మీనారాయణ, సైదులు, విజయ్ (సీసీలు), గ్రామ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ రోలెక్స్‌తనిఖీలు

.తిరుమలగిరి మే 22 ప్రభాతవార్త.

జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది శుక్రవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించామని తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, షాపింగ్ మాల్స్, టీ దుకాణాలు, పాన్ డబ్బాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

సీసీపై చర్యలు తీసుకోవాలి- డిఆర్డిఏ పీడీకి వివోఏల ఫిర్యాదు.

చింతపల్లి,మే22,ప్రభాతవార్త:

చింతపల్లి మండలంలో ఉన్న వెలుగు కార్యాలయంలో పనిచేసే సీసీ నాగమణిపై వివోఏ ల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డికి పిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలం పీ.కే మల్లెపల్లి గ్రామానికి చెందిన గనిపల్లి మాధవి 2018 నుండి అదే గ్రామంలో విఏఏ గా పని చేస్తోంది.కాగా గత ఎనిమిది నెలల క్రితం చింతపల్లి వెలుగు కార్యాలయనికి సీసీ అధికారిగా ఇంచార్జిగా వచ్చినట్లు తెలిసింది.సీసీగా వచ్చిన నాగమణి నిజ స్వరూపం కొన్ని నెలలుగా బయటపడిందని,తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విఏఏలు ఆరోపించారు.కుర్మపల్లి క్లస్టర్‌కు సంబంధించిన ఎనిమిదిమంది విఏఏలు సీసీ నాగమణి ఆధ్వర్యంలో పని చేయాల్సి

ఉండగా,అందులో పీ.కె మల్లెపల్లి గ్రామానికి చెందిన విఏఏ మాధవిని సీసీ నాగమణి గత నెల క్రితంనుండి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు.తన గ్రామ సంఘం నుండి ఒక లక్ష 50 వేల రూపాయలు అప్పుగా తీసుకొని తనకు ఇవ్వాలని సిసి ఒత్తిడి చేసినట్లు బాధితురాలు విఏఏ మాధవి చెప్పుకొచ్చారు.దీంతోపాటు లోన్లు తీసుకునే ప్రతి సంఘం నుండి కొంత అమౌంట్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పిర్యాదులో తెలిపారు.తాను ఎలాంటి తప్పు చేయకున్న గ్రామంలో ప్రజల ముందు దోషిగా నిలబెట్టారని బాధితురాలు పీ.డీ శేఖర్ రెడ్డి ముందు కన్నీరు పెట్టుకున్నట్లు కొందరు విఏఏ లు తెలిపారు.గ్రామంలో కొందరు కావాలని సీసీ నాగమణితో కుమ్మక్కై తనను తొలగించడానికి కుట్ర పన్నినట్లు విఏఏ మాధవి అన్నారు.పూర్తి విచారణ చేపట్టి సీసీ నాగమణి మీద చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని పీడి.శేఖర్‌రెడ్డికి వివోఏలతో కలిసి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ మండల అధ్యక్షుడు జంగయ్య,కార్యదర్శి ఎ ం ఎ.ల్ వ మా ల , ఇ ం ది ర వ ర్మ , నిర్మల,మోనిక,జ్యోతి,కవిత,పావని,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సమావేశం జయప్రదం చేయండి....

కొండమల్లేపల్లి,మే22,ప్రభాతవార్త:

గో టు విలేజ్ కార్యక్రమ విజయవంతం కోసం ఈ నెల 25న నిర్వహించే ఎమ్మార్పిఎస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు.శుక్రవారం కొండమల్లేపల్లి మండలం కేంద్రంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పి అనుబంధ సంఘాల దేవరకొండ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్‌మాదిగ,ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9 రిజర్వేషన్లు అమలవుతున్న విషయం మనందరికీ

తెలిసిందేనని,ఈ సాధించుకున్న ఫలాలను మాదిగ నిరుద్యోగులు,విద్యార్థులు సంపూర్ణంగా సద్వినియోగం పరుచుకునే విధంగా మందకృష్ణ మాదిగ గో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని రూపొందించారని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 25న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు.కావున దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జీ మారుపాక గోపాల్ మాదిగ సభాధ్యక్షులుగా వ్యవహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఎదుల్ల ఎల్లయ్య మాదిగ,విహెచ్‌పిఎస్ మండల కన్వీనర్ శ్రీను,సీనియర్ నాయకులు అందుగుల జానయ్య, శ్రీను,ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు వెంకటరమణ, రమణంపల్లి సైదులు,పి.ఏ మండల అధ్యక్షుడు మద్దిమడుగు ఫ్రాన్సిస్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు....

చండూరు,మే22,ప్రభాతవార్త:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ఎప్పుడైనా ముందుంటుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. శుక్రవారం చండూరులో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో జర్నలిస్టుల సమస్యల పట్ల స్పందించి, ఐక్యం చేసిన మొట్టమొదటి సంఘం ఐజేయు అన్నారు.ప్రస్తుతం అందుతున్న కొద్ది అవకాశాలైనా ఐజేయు చేసిన పోరాటాల ఫలితమే అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.టీయూడబ్ల్యూజే మునుగోడు నియోజకవర్గ ప్రింట్ మీడియా అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎరుకల వంశీకృష్ణల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి,నల్ల స్వామి, సంగేపు మల్లికార్జున్,సాగర్ గౌడ్,కర్నాటి వెంకటేశం,జక్కుల నాగరాజు, మాధగోని శ్రీనివాసులు,రవీంద్రచారి,శంకర్,జయకృష్ణ పాల్గొన్నారు.

కౌమార దశలో ఆరోగ్యవంతమైన జాగ్రత్తలు తీసుకోవాలి

చండూరు,మే22,ప్రభాతవార్త:

కౌమార దశలో బాలికలు ఆరోగ్యవంతమైన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,కమిషనర్ మల్లేశం తెలిపారు.శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా చండూరు మున్సిపల్ పట్టణంలోని గల స్థానిక పిఆర్ గెస్ట్ హౌస్ నందు మెప్మా అద్వర్యంలో 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలికలకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపును మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మానవ వికాస దశల్లో కౌమార దశ అతి ముఖ్యమైనదని,శారీరక మానసిక మార్పులు జరిగే దశ అని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,బుషిపాక వాసు, కొండ్రెడ్డి మధు,కటకం రమేష్,పిహెచ్‌సి వైద్యులు డా. మాస రాజు,డా.ప్లేస్సి,మెప్మా టిఎంసి ఎన్.సరిత,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

గంట పాటు ఆలస్యం అయినా అమ్మవారి ఉంజల్ సేవ

యాదగిరిగుట్ట మే 22, (ప్రభాత వార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రతి శుక్రవారం జరుగు ఉంజల్ సేవ ఈ శుక్రవారం మాత్రం గంట ఆలస్యం జరిగిందని అర్చకవర్గాలు తెలిపాయి. ఎంత వీఐపీలు వచ్చిన స్వామివారి అమ్మ వాళ్ళ సేవలో నిత్య కైంకర్యాలలో , నిత్యం జరిగే పూజలలో ఎటువంటి ఆలస్యం జరగకూడదని ఆగమ శాస్త్రాలు పేర్కొంటున్నాయి. కానీ ఈ శుక్రవారం మాత్రం వీఐపీలు వస్తున్నారని అమ్మవారు ఉంజల్ సేవను గంట ఆలస్యం జరిపారని ఇది ఏ మాత్రం సమంజసం కాదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈరోజు ఉంజల్ సేవను ఆలస్యం చేశారని మరో రోజు మరో పూజలలో కూడా ఆలస్యం జరిపే అవకాశాలు లేకపోలేదని భక్తులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ఏ వీఐపీ వచ్చిన స్వామి అమ్మవార్ల పూజలలో మాత్రం ఆలస్యం జరిపితే అది ఎవరికి మంచిది కాదని దాని పరిణామం తీవ్రంగా ఉంటుందని ఆగమ శాస్త్రాలు పేర్కొంటున్నట్లు పండితులు చెబుతున్నారు భవిష్యత్తులో మరో మారు భగవంతుని కైంకర్యాలలో ఆలస్యం జరగకుండా చూడడం మంచిదని చెబుతున్నారు.

విద్యుత్తు షార్ట్ సర్యూట్ తో యూకలిప్టస్ తోటకు మంటలు.

రాజాపేట మే 22 ప్రభాతవా

రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు మహేందర్ రెడ్డి కి సంబంధించిన యూకలిప్టస్ తోట కు విద్యుత్ షార్ట్ సర్యూట్ వల్ల శుక్రవారం మంటలు వ్యాప్తి చెందాయి. అదే సమయంలో ఎస్సై లింగారెడ్డి ఆదేశాలతో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు భానోత్ రాజు నాయక్, సుదర్శన్ లు సంఘటన స్థలం వద్దకు వెళ్లి సమీప రైతులతో కలసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. నమిల గ్రామపంచాయతీ నీళ్ల ట్యాంకర్ ను తెప్పించి మంటలు ఆర్పారు. అనంతరం వచ్చిన ఫైర్ ఇంజన్ తో పూర్తిగా మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో భారీగా నష్టం వాటిల్లకుండా పోలీసులు కృషి చేశారు. సకాలంలో పోలీసులు స్పందించి శ్రమించడంతో చేతికొచ్చిన యూకలిప్టస్ తోటకు భారీగా నష్టం జరగలేదు.

స్వామివారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

యాదగిరిగుట్ట మే 22, (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామి అమ్మవారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు స్వామి అమ్మ వాళ్ళని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు అనంతరం గర్భాలయంలోని స్వామి అమ్మవాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు కలిసి వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం పలికారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ గుంటుపల్లి సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు కరే ప్రవీణ్ కుమార్, లెంకలపల్లి శ్రీనివాస్ రంగా సత్యనారాయణ బెలిదే అశోక్,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ప్రభాతవార్త, మే 22, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కౌమార బాలికల హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ ఆసువత్రుల్లో అన్ని రకాల వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

కట్టంగూర్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గోపగోని జానయ్య ఎన్నిక

కకట్టంగూర్, మే 23, ప్రభాతవార్త,

నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఐటిపాముల గ్రామపంచాయతీకి చెందిన ఉపసర్పంచ్ గోపగోని లింగమ్మ జానయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం గౌరవ సలహాదారులు చెరుకు నరసింహ నియామక పత్రాలను అందజేసి, అభినందనలు తెలిపారు. మండల ఉప సర్పంచుల హక్కుల సాధన కోసం, గ్రామాల అభివృద్ధి కోసం సరికొత్త కమిటీని ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా వారు ప్రకటించారు. నూతన కార్యవర్గం... మండల అధ్యక్షులు శ్రీ గోపగోని లింగమ్మ జానయ్య (ఐటి పాముల), జనరల్ సెక్రెటరీ గాదగోని రవి (బొల్లెపల్లి), కార్యదర్శి చింత నాగార్జున (ఈదులూరు), గౌరవ సలహాదారులుగా అలుగువెల్లి శేఖర్ రెడ్డి (ఇస్మాయిల్ పల్లి),దండంపల్లి జగదీష్‌గౌడ్ (మల్లారం), కార్యవర్గ సభ్యులుగా పున్న శిరీష (చెరువు అన్నారం), అక్కేటి పూజిత (ఎర్రసాని గూడెం), కంభంపాటి లింగమ్మ (కలిమెర), డెంకల శంకర్ (ముత్యాలమ్మ గూడెం), తెడ్ల లింగయ్య (నల్లకుంట), బండారు నవనీత (పామనగుండ్ల), నీలం సాయిలు (రామచంద్రపురం) ఎన్నికయ్యారు. మండలంలోని ఉప సర్పంచులందరినీ ఏకం చేస్తూ, స్థానిక సంస్థల బలోపేతానికి మరియు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

కట్టంగూర్, మే 22, ప్రభాతవార్త,

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యం లో శుక్రవారం మండల కేంద్రంలో చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. క్లబ్ ఉపాధ్యక్షుడు, శ్రీ బాలాజీ బైక్ మెకానిక్ వర్క్స్ అధినేత కల్లూరి వెంకటేశ్వర్లు సంధ్య దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కట్టంగూర్ కేంద్రంలో దాదాపు 300 మంది బాట సారులకు, స్థానికులకు క్లబ్ ప్రతినిధులు స్వయంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, వివాహ వేడుకల సందర్భంగా ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములు గౌడ్, సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, గోషిక ఉమాపతి, జెల్లా అశోక్ డాక్టర్ చిట్టిపోలు మురళి, కడవేరు మల్లికార్జున్, శ్రీపాద రామకృష్ణ చారి, మన్నెం అంజయ్య, సుంకరబోయిన సైదులు తదితరులు ఉన్నారు.

క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పెద్దకాపర్తిలో టీబీ ముక్త్ భారత్ శిబిరం

చిట్యాల రూరల్, మే 22, ప్రభాతవార్త : క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సర్పంచ్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అవగాహనతోనే క్షయను పూర్తిగా అంతం చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఐ ఆధారిత ఎక్స్రే మిషన్ ద్వారా సుమారు 100 మందికి ఎక్స్రే తీసి నలుగురు అనుమానితులను గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగుచెర్వు సర్పంచ్ కట్ట ఆశయ్య, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, హెల్త్ అసిస్టెంట్ చిత్తలూరు శ్రీను, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణయ్య మృతి పట్ల సంతాపం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 22 చెరువుగట్టు గ్రామానికి చెందిన కుకుట్ల కృష్ణయ్య వడదెబ్బతో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచి నేతగాని కృష్ణయ్య స్థానిక నాయకులతో కలిసి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కట్ట బిక్షం, ఓంపు లింగయ్య, కట్ట రమేష్, గాదర్ శంకర్, గౌరీదేవి రాజు, సాయి, శివాజీ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా బోడ స్వామి

చిట్యాల, మే 22, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్గా బోడ స్వామి ని నియ మిస్తున్నట్లు రాష్ట్ర చైర్మన్ కవ్వలంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. వరుసగా రెండోసారి తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు కవలపల్లి సత్యనారాయణకు బోడ స్వామి ధన్యవాదములు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను చుర్కువ పాల్గొని నిర్వహిస్తారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నల్లగొండ జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ మందుల సూర్య కిరణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మృతులకు నివాళులర్పించిన చిరుమర్తి

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 22

మండలం లోని చెరువుగట్టు గ్రామానికి చెందిన రేగట్టే శ్రీనివాసరెడ్డి కుమార్తె నవ్య రెడ్డి ఇటీవల అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చారు. నవ్య మృతి పట్ల సంతాపం తెలుపుతూ పలువురు నాయకులు, మిత్రులు ఆమె తల్లి దండ్రులను పరామర్శిస్తూ పార్థివదేహానికి పూలమాలలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య నవ్య దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామ మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి మాతృమూర్తి యానాల సరోజినమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించింది వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మాజి జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మేకల రాజిరెడ్డి, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అత్యవసర ఆరోగ్య కార్యకర్తలుగా ఎన్ సి సి క్యాడెట్లు ముందుండాలి

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 22 మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వేదికగా 31వ బెటాలియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల నాల్గవ రోజు ఆరోగ్య రక్షణ ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ ఇచ్చారు. సిపిఆర్ చేసే విధానం, పాము, తేలు, కుక్క కాట్ల సందర్భాల్లో తీసుకోవలసిన చర్యల పై వివరించారు.అత్యవసర ఆరోగ్య కార్యకర్తలుగా ఎన్సీసీ క్యాడెట్లు ముందుండాలని రాములబండ పీహెచ్సీ డాక్టర్ అబ్దుల్ జమీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు మరియు డిఆర్డిఓ అధికారులు క్యాడెట్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేగవంతం చేయాలి

బిఆర్ఎస్ నాయకులు ధర్నా

పెద్ద అడిశర్లపల్లి, 22మే ప్రభాతవార్త: ధాన్యం కొనుగోళ్లు చేపట్టకుండా ప్రభుత్వం రైతులను చాల ఇబ్బందులకు గురిచేస్తుతుండంతో బీఆర్ఎస్ ఉమ్మడి పిఏపల్లి,గుడిపల్లి మండల నాయకులు అ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగురి వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారి పైన అంగడిపేట స్టేజి వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు, కొనుగోళ్లను ప్రభుత్వం వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్, ఉమ్మడి పిఏపల్లి మండల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి మాట్లాడుతూ..నెలా పదిహేను రోజులుగా రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించినా కొనుగోళ్ల చేపట్టకుండా రైతులను అరిగోస పెడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలకు లారీలు వస్తలేవని, గోడౌన్లు అందుబాటులో లేక ధాన్యం దిగుమతి చేసుకుంటలేమని మిల్లర్లు కుంటిసాకులు చెపుతున్నారన్నారు. బస్తాకు 42 కేజీల తూకం వేసి..తరుగు పేరుతో కోతలు పెడుతున్నారని, మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 20శాతం ధాన్యం కొనుగోలు కాలేదని, ప్రభుత్వం చేతగాని తనంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాతో రోడ్డుకిరువైపులా కిలోమీటర్లమేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి అర్వపల్లి సరితనర్సింహ, సర్పంచులు కున్ రెడ్డి రాజశేఖరరెడ్డి,రాయనబోయిన శ్రీను, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, రేటినేని ముత్యంరావు, మాజీ సర్పంచ్ తోటకూరి పావని పరమేష్, దేపావత్ నరేందర్,మండల నాయకులు రామావత్ శీను నాయక్, నారాయణదాసు వెంకటయ్య,యర్ర యాదగిరి, కృష్ణారెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు,

ధాన్యం కొనుగోలు కేంద్రాల మోసం

రైతుల రక్తం జలగల్లా పీల్చుకుంటున్నారు.

పల్లా ప్రవీణ్ రెడ్డి

దేవరకొండ,మే 22, ప్రభాత వార్త: పంట పండించడం కంటే అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తుంది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అష్ట కష్టాలు పడి విక్రయించాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో నెలకొందని పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపుమేరకు శుక్రవారం దేవరకొండ మండలం కొండ భీమనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ కొనుగోలు కేంద్రాలలో అంత దగా నడుస్తుందని, రైతులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అంత దోపిడి యాదేచ్ఛగా సాగుతూనే ఉందన్నారు. రైతు నుంచి వసూలు చేస్తున్న ప్రతి పైసాకు కూడా అధికారులకు బాగా భాగస్వామ్యం ఉన్నందునే వారంతా నోరు మెదపకుండా ఉన్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయని తెలిపారు. అందరూ కలిసి అన్నదాతను నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగు కోసం అడుగులేసినప్పుడు నుండి చేతికి వచ్చిన పంటను విక్రయించే వరకు ప్రతి సందర్భంలో అన్నదాత దోపిడికి గురవుతున్నాడని పేర్కొన్నారు. పండించిన పంటను విక్రయించి ఇంటికి వెళ్లేసరికి తనకు చిల్లి గవ్వ కూడా మిగలడం లేదన్నారు.

పెద్ద ఎత్తున రైతులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ధాన్యం తూకం వేసే సమయంలో ప్రతి 40 కేజీల బస్తాకు 3 కిలోల కోత విధించడం దారుణం అన్నారు. అంతేకాకుండా మిల్లుల వద్ద హమాలీలు లేని కారణంగా ధాన్యం బస్తాలు దిగుమతి కాకపోతే ఆలస్యమైంది అనే పేరుతో అక్కడ కూడా రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు. అలాగే లారీల యజమానులు కూడా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కలిసి రైతుల రక్తం జలగల లాగా పీల్చుకు తింటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు పల్లి కృష్ణ, పల్లా శ్రీకాంత్ రెడ్డి, హరికృష్ణ, వెంకటయ్య, కడారి సైదులు, ముదిగొండ సంజీవ, తిరుమల్, గుండాల వెంకట్, ఇటుకల రాజు, బొడ్డుపల్లి ఏడుకొండలు, కడారి అచ్చయ్య, జక్కుల అంజి, కడారి శీను, జబ్బు ఉమ్మయ్య తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు

నార్కెట్ పల్లి, ప్రభాతవార్త మే 22

నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణ వేలన్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యానాల నర్సి రెడ్డి,మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి ల మాతృమూర్తి యానాల సరోజనమ్మ అకాల మరణం చెందడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, పార్టీ నాయకులు గుత్త నరేందర్ రెడ్డి,పల్లె నరేందర్ రెడ్డి, మోదుగు శేఖర్ రెడ్డి,సోమనబోయిన యాదయ్య, బొడిగే స్వామి, వార్డు మెంబర్లు సోమనబోయిన మధు, సోమనబోయిన నాగరాజు, బింగి శ్రీను,సోమనబోయిన స్వామి,విశ్వనాధుల గణేష్, సోమనబోయిన మత్స్యగిరి తదితరులున్నారు.

కృష్ణయ్యకు నివాళులర్పించిన ప్రభుత్వ విప్

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 22

వేసవి తాపం పెరుగుతూ ఉండడంతో వడదెబ్బ కారణంగా మృతి చెందిన చెరువుగట్టు గ్రామానికి చెందిన కుకుట్ల కృష్ణయ్య మృతదేహానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

నల్లగొండ వార్త

కౌమార బాలికలకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్

దేవరకొండ, మే 22, ప్రభాత వార్త :

దేవరకొండ పురపాలక సంఘంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు సంజయ్ కాలనీ లోని బస్తి దవఖానా నందు మెప్మా ఆధ్వర్యంలో కౌమార బాలికలు అనగా 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయసు గల బాలికలకు " హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పున్న శైలేజ, మున్సిపల్ కమిషనర్ రామదుర్గ రెడ్డి ప్రారంభించడం జరిగింది, ఈ అవకాశాన్ని కౌమార బాలికలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి జగమంతు, జంగాల కాలనీ బస్తి దవఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రగన సాధన్, సంజయ్ కాలనీ మెడికల్ ఆఫీసర్ బల్గీర్, స్టాఫ్ నర్సులు,మెప్మా ఆర్పిలు పాల్గొనడం జరిగింది.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా అన్నదానం

నార్కెట్ పల్లి, ప్రభాతవార్త మే 22

టీజీఎస్ డబ్ల్యు సి రిటైర్డ్ రీజియన్ మేనేజర్. ఎంజేఫ్ లయన్అద్దేంకి కృష్ణమాచారి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా బిక్షాటన చేసే వారికీ, నిరు పేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 558 రోజున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అద్దేంకి కృష్ణమాచారి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ ని ఇంత పెద్ద ప్రయోజకులని చేశారని ,వారు తమ మధ్య నుండి దూరం అయినా మదిలో ఎల్లకాలం ఉంటారని అన్నారు.మా అమ్మ నాన్నలు నేర్పినవి కష్టపడి ఎదగడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, నిరుపేదల ఆకలి తీర్చటం.ఆలా ఉండానికి ప్రతి సంవత్సరం నిరుపేదలకు దానం చేయడం జరుగుతుంది. ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియ జేసారు, ఈ రోజు 100మంది ఆకలి రూపంలో ఇలా తమ తల్లిదండ్రులు కనిపించారని ,తెలియజేయుటకు సంతోషిస్తున్నాం అని అద్దేంకి కృష్ణమా చారి, భార్య సంధ్యారాణి తెలిపారు .నిత్య అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దైద నాగరాజును అభినందించారు.ఈ కార్యక్రమం లో మైత్రి మెడికల్ నాగచారి,జి సత్యనారాయణ చారి, విక్రమాచారి గుంటూరి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల బాధలు తీర్చే బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదే

వారంలోపు చివరి గింజను ఎట్లా ఎత్తుతావు..మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్, మే 22 ప్రభాతవార్త

:రైతుల బాధలు తీర్చే బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదేనని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బఖఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు. రైతులు ఎన్నో కష్టాలకు లోబడి ధాన్యాన్ని పండిస్తే ధాన్యాన్ని అమ్ముకోవడానికి కూడా మళ్లి కష్టాలు పడాల్సిన దుస్థితి నియోజకవర్గంలో ఏర్పడిందని అన్నారు. ఈ పరిస్థితికి స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు ఒక ఐడియా ఒక ప్రణాళిక లేదని, అధికారులపై నియంత్రణ లేకపోవడం వలన ఈ దుస్థితి కారణమని అన్నారు. వారంలోపు చివరి గింజ ఎట్లా ఎత్తుతవు అని ప్రశ్నించారు. రైతులు దళారులను ఆశ్రయించి తమ ధాన్యాన్ని అమ్ముకునే పరిస్థితిని కాంగ్రెస్ చేస్తున్నదని అన్నారు. ఎమ్మెల్యే కరెక్టుగా పనిచేస్తే అందరూ అధికారులు కరెక్ట్ గా పని చేస్తారని, నీవల్లనే ఇంత నిర్లక్ష్యం పరిస్థితి దాపురించిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు మరోసారి సూచన చేస్తున్నానని కలెక్టర్ తో పాటు అందరి అధికారులతో సమీక్ష జరిపి రైతుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం పండించడం కష్టమే, అమ్మడం కూడా కష్టంగా మారిందని అన్నారు. రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే పరిస్థితి ఉన్నదని మీరు ఏమైనా చేసి రైతుల నుండి ధాన్యం సేకరించి ఎక్కడనైనా నిలువ చేసుకోండి అని అన్నారుఅబద్దాలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి ఇంకా అబద్దాలతోనే పాలన సాగిస్తున్నాడని అన్నారు. రైతులతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే రైతులు తిరగబడి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేగా ఇదే పరిస్థితి ఉంటే ఇప్పుడు చెప్పి ధర్నా చేశామని, ఇకముందు చెప్పకనే నియోజకవర్గస్థాయిలో జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పరిస్థితిపై సమీక్ష నిర్వహించి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్ గుప్తా, పిట్టల అశోక్, ఆల్వా మోహన్ రెడ్డి, కొంతం లింగయ్య, చీర ఐలయ్య, కొమిరే శ్రీకాంత్, బద్దం అంజయ్య, తల బోయిన గణేష్ యాదవ్, సోము రమేష్, దేవరుప్పుల పృద్వి, జక్కి నగేష్, మంచాల రవికుమార్, నరహరి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

కేకే కమిటీ వద్దు ,కొండందరం కమిటీ కావాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్వహించిన గోల్కొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తనను నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారులు ముఖ్య పాత్ర పోషించారని ఆయన అన్నారు. 1969 నుంచి కొనసాగిన తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్నో సమరాలు చేసిన ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేయదలిచిన కేకే కమిటీకి బదులుగా తెలంగాణ ఉద్యమకారుల అభిప్రాయాలను ప్రతిబింబించే కొండందరాం కమిటీని ఏర్పాటు చేయాలని పూస శ్రీనివాస్ కోరారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కొండందరం చేసిన సేవలను గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొడుముల కృష్ణ, గొరై లక్ష్మన్, గొర్రోజు గణేష్, ఎస్.ఎస్. మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల్లో సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలు ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు దరూరి యోగానందాచార్యులు

జాజిరెడ్డిగూడెం, మే 22 (ప్రభాత వార్త):

నూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలలో గౌరవ ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు చాలా చోట్ల ఏర్పాటు చేయడం లేదని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు దరూరి యోగానందాచార్యులు ఆరోపించారు. ఏ పార్టీకి చెందిన సర్పంచ్ అయినా ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

డైరీ ఫామ్ కార్మికుడు అదృశ్యం

బీబీనగర్, మే 22 ప్రభాతవార్త:

మండలంలోని నెమరుగోముల గ్రామంలోని ఓ డైరీ ఫామ్‌లో పని చేస్తున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన పాటిబండ్ల మల్లేశ్వర్ రావు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన అన్న పాటిబండ్ల శౌరిబాబు (33) భార్య మోనికతో కలిసి నెమరగోముల గ్రామంలోని డైరీ ఫామ్‌లో పని చేస్తున్నాడని పేర్కొన్నాడు. కాగా శౌరిబాబు ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడని, అప్పటి నుంచి అతని ఆచూకీ తెలియడం లేదని ఫిర్యాదులో తెలిపాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా వ్యక్తి అదృశ్యంపై పలు వదంతులు వినిపిస్తున్నాయి.

ఆర్థిక ఇబ్బందులు, అప్పులవాళ్ళ వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య

మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీలో గురువారం రాత్రి కుందూరు గోపి (23) ఇంట్లో ఎవరూ లేరు సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల మేరకు మృతుడు గోపి సెంట్రింగ్ పని చేస్తుండగా, భార్య శ్రీదేవి పట్టణంలోని బట్టల షాపులో పనిచేస్తుంది. ఇటీవల ఫైనాన్స్ లో బైక్ తీసుకున్నాడు. ఈఎంఐ లు సక్రమంగా చెల్లించలేక అప్పుల పాలై హౌసింగ్ బోర్డ్ కాలనీ కి చెందిన గుండ్లపల్లి రాము, రాజ్యలక్ష్మి ల వద్ద అప్పు తీసుకున్నాడని, అందులో కొంత చెల్లించాడని సమాచారం. మిగిలిన అప్పు డబ్బుల కోసం సదరు రాము రాజ్యలక్ష్మి లు ఇటీవల గోపి పై ఒత్తిడి తీసుకువచ్చారని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 21 న గోపి భార్య శ్రీదేవితో పనికి వెళుతున్నాను చెప్పి బయటికి వెళ్లాడు, శ్రీదేవి యధావిధిగా తాను పనిచేస్తున్న బట్టల షాపుకి వెళ్లిపోయింది. తిరిగి 9 గంటలకు ఇంటికి చేరుకున్న శ్రీదేవికి తలుపు తాళం వేసి ఉండటం వెనకవైపు గడి పెట్టి ఉండటంతో, భయపడుతూనే మరో తాళం చెవితో తెరిచి చూడగా చీరతో గోపి ఉరివేసుకొని కనపడ్డాడు. దీంతో తీవ్ర భయాందోళన చెందిన శ్రీదేవి సమీపంలో ఉన్న అత్తమామలకు విషయం తెలిపి విలపించింది. ఈ సంఘటనపై మృతుడి తండ్రి నరసింహారావు ఆర్థిక ఇబ్బందులు అప్పుల వాళ్ళ వేధింపుల తోటి తన కుమారుడు మృతి చెందాడని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగభూషణరావు తెలిపారు

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన నిమ్మతోనష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

రామన్నపేట, మే22 ప్రభాతవార్త

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన నిమ్మ తోట రైతును ప్రభుత్వ యంత్రాంగం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇస్కిళ్ళ గ్రామంలో నిమ్మ తోట రైతు గన్నేబోయిన విజయభాస్కర్ తన సొంత వ్యవసాయ భూమిలో సుమారుగా 90 నిమ్మ చెట్లు పెట్టి గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తుండగా శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు నిప్పు తగిలి తోటలో సుమారుగా 45 చెట్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని కొంత మేరకు ఆర్పే వేసినా మిగిలిన చెట్లు అగ్నికి హాహుతి అయిపోయాయి. ఈ సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని పరిశీలన చేసి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదానికి 45 చెట్లు దగ్ధం కావడంతో రైతుకు తీవ్ర నష్టం జరిగిందని, సుమారుగా ఆ సంవత్సరానికి ఒక చెట్టు పదివేల రూపాయల పంట వస్తుందని దీని మూలంగా రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ఉద్యానవన అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతుకు ప్రతీ చెట్టుకు 25వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. క్రాఫ్ లోన్ పూర్తి స్థాయిలో మాఫీ చేసి తిరిగి మళ్ళీ రుణాలు ఇవ్వాలని, ఉచితంగా చెట్లను పంపిణి చేసి పురుగు మందులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, మాజీ నీటి సంఘం చైర్మన్ మేడబోయిన శ్రీనివాస్,పల్లె సత్యం, మార్త భూపాల్ రెడ్డి, గన్నేబోయిన సింహాచలం, చిన్నబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్ర భవనం ప్రారంభం

భువనగిరి రూరల్ మే 22 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన అంగ వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని శుక్రవారం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సులభంగా అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, రాయితీలు,ఇతర సౌకర్యాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,స్థానిక కౌన్సిలర్లు,భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు,అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేయొద్దు

వేములపల్లి,మే 22 ప్రభాత వార్త

మార్కెట్ కు వచ్చిన ధాన్యము రోజుల తరబడి కొనుగోలు చేయకుండా కాలయాపలు చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు నల్లగొండ జిల్లావేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించారు. ఐకెపి కేంద్రంలో కుప్పలు కుప్పలుగా ఉన్న ధాన్యపురాసులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి ధాన్యం వస్తున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, దీనికి గోనె సంచులు,లారీలు, గోదాములు అందుబాటులో లేవని కారణం చూపుతున్నారని ఇది సరైన కాదని వారు తెలిపారు వారితో పాటుగా సిపిఎం

నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి మాజీ మండలాధ్యక్షులు చింతకుంట్ల రాములు గ్రామానికి చెందిన రైతులు మెరుగు ప్రవీణ్ కుమార్ . కో ల వీరస్వామి మెరుగు యాబేతు కోలా శీను కోలా గోపి కట్ల శీను తదితరులు ఉన్నారు

ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు వీరశేఖర్

మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త

విద్య, ఆరోగ్యం, యోగా గురించి అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు బచ్చలకూరి వీరశేఖర్ తెలంగాణ రాష్ట్ర ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, త్రిపుర మాజీ చీఫ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్న వీరశేఖర్ మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనామిక్స్ సోషియాలజీలో రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్లు పూర్తిచేసి వేములపల్లి మండలం నల్లగూర్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఉషోదయపు పల్లె ప్రకృతి సోషల్ మీడియా వేదిక ద్వారా నిత్యం ఆరోగ్యం, వ్యాయామం, యోగా, డ్యాన్స్ ప్రదర్శిస్తూ యువత విద్యార్థులలో చైతన్యం కలిగిస్తున్నారు. ఆరోగ్య

భారత నిర్మాణంలో యువతను భాగస్వాములను చేస్తున్న వీరశేఖర్ కి రాష్ట్ర స్థాయి అవార్డు రావడంపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, గాయకులు మనో, సినీ నటులు కవిత, సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్, ఏడుకొండలు, జర్నలిస్ట్ షేక్ ఆరిఫ్, ఉపాధ్యాయులు నీలం శేఖర్, సత్తయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, సైదా, హుస్సేన్, గోవర్ధన్ చారి, రాగ్య నాయక్, వ్యాయామ నిపుణులు రాఘవ, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, మీసేవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ

ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

మిర్యాలగూడ రూరల్:

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంత గానో ఉపకరిస్తాయని లావుడి తండా గ్రామ సర్పంచ్ లావుడి శ్రీహరి నాయక్ అన్నారు. ఎం ఎన్ జే క్లబ్ ఆధ్వర్యంలో లావుడి తండలో శుక్రవారం జరిగిన క్రికెట్ పోటీలను గిరిజన ఉద్యోగ సంఘం అధ్యక్షులు జగన్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. స్నేహపూర్వక వాతావరణంలో ఆటల్లో పాల్గొనాలని గెలుపు ఓటమితో తమ ప్రతిభను మెరుగు పర్చు కోవాలని కోరారు. క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉల్లాసానిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎన్ జే క్లబ్ సభ్యులు మంగ్యా నాయక్,నరేష్,జీవన్, ఈవెంట్ మేనేజర్స్, వార్డు మ్బెబర్లు సాదిక ,కైక,నాగు తదితరులు పాల్గొన్నారు.

వివోఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

మిర్యాలగూడ,మే 22. ప్రభాతవార్త:.

స్వయం సహాయక సంఘాల ఆర్థిక పరిస్థితులతో పాటు సభ్యుల స్వావలంబన స్వయం ఉపాధి అవకాశాల మెరుగు నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ సమాఖ్య సహాయకులు (వివో ఏ)ల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని వివో ఏల మండల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి కప్పల లక్ష్మి, కంటు చంద్రకళ, బానోతు జాను నాయక్ లు అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (తెలంగాణరాష్ట్ర సమితి కార్మిక విభాగం) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తమకు..20,000/ల కనీస వేతనాన్ని అందించడంతోపాటు అర్హు లైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పిస్తూ సెర్ప్ ఉద్యోగులుగా

గుర్తించి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. అదేవిధంగా తమకు 20 లక్షల సాధారణ ఆరోగ్య భీమా పథక సౌకర్యాన్ని కల్పించడం విధుల నిర్వహణలో ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు ట్యాబ్ ను అందించి జీవో నెంబర్ 58 ని సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి శేఖర్, బొజ్జ సుహాసిని, సామా శైలజ, జగడం లక్ష్మీపార్వతి, నాగమణి, నాగలక్ష్మి, ప్రవీణ్, పుష్ప సావిత్రి రేణుక తదితరులున్నారు

మంటలు వ్యాపించడంతో మాడిన బత్తాయి చెట్లు

మాడుగులపల్లి, మే 22 ప్రభాత వార్త

అసలే భానుడి భగ భగ లు, ఆపై మిట్ట మధ్యాహ్నం ఇందుగుల శివారులో,గుర్తు తెలియని వ్యక్తులు చేసిన పనికి, పది నిమిషా లలో, పది ఎకరాల మేర మంటలు వ్యాపించి, ఆ పక్కనే ఉన్న గడ్డం మాధవ రెడ్డి, వెంకట్ రెడ్డి లకు చెందిన బత్తాయి తోటలోని చెట్లు మాడిపోయి నట్లు రైతు వాపోయారు. అధికారులు,అనేకమార్లు వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దని అవగాహన కల్పించిన కొందరు వ్యక్తులు, రైతుల తీరు మారడం లేదని, అలాంటి వారి వలన ఇతరులు నష్టపోయే పరిస్థితి ఉందని, చివరకు ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసిన సరైన స్పందన లేకపోవడం తో, చివరకు బాధిత రైతులే, బక్కెట్లతో మంటలనార్పి నట్లు,బాధిత రైతు వాపోయారు

క్రీడాకారులను ప్రోత్సహించడమే మా ట్రస్ట్ లక్ష్యం

నూకల వేణుగోపాల్ రెడ్డి

మిర్యాలగూడ, మే 22. ప్రభాతవార్త:.

ప్రస్తుత సమాజంలో యువత సామాజిక మాధ్యమాలు, చరవాణిలకు దూరంగా ఉంచేందుకు శారీరిక దారుఢ్యం, స్నేహ సంబంధాలు మానసికోల్లాసం తోపాటు తమ అభిరుచులకు అనువైన క్రీడలను ప్రోత్సహించడమే తమ ట్రస్టు లక్ష్యమని నూకల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో జిపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో దాగివున్న క్రీడా సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీసి వారి అభిరుచులకు అనుగుణమైన క్రీడలను ప్రోత్సహిస్తూ వారికున్న ప్రతిభను మెరుగు పరస్తూ వారు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు

తమ ట్రస్టు సహకారం అందిస్తుందన్నారు. ఎన్ వి ఆర్ యూత్ బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జి పి ఎల్ సీజన్ 1 నిర్వహించిన స్ఫూర్తితో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత సన్మార్గంలో పయనించేందుకు ప్రతి ఏడాది ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడంతోపాటు కళాశాల మైదాన ఆవరణలో పిల్లలకు ఉచిత వేసవి వాలీబాల్ హ్యాండ్ బాల్ కోచింగ్ తో పాటు పిల్లల శారీరకదా ఆరోగ్యాన్ని పెంపొందించే క్రీడలను ఆడిస్తూ వారికి అవసరమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్ ఆదోతు అశోక్ నాయక్, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, నాయకులు జవ హర్ నాయక్, నాగునాయక్, అశోక చారి, లక్ష్మణ్, మహేష్, నాగరాజు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు

ప్రమాద కరంగా రోడ్డు మధ్యలో కరెంటు స్థంభాలు

మాడుగులపల్లి, మే 22 ప్రభాత వార్త

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యయానికి నిండు ప్రాణాలు, వాహన దారులు రాత్రి పూట విద్యుత్ స్థంబాలను గుర్తించక ప్రమాదల బారిన పడుతున్నారని, గ్రామస్థులు వాపోత ున్నారు. మండలంలోని ఆగమోత్కూర్ గ్రామం లో ఇటీవల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికి, రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న కరెంటు స్తంబాలను షిఫ్టింగ్ చేసి సీసీ వేయాల్సి ఉండగా, కాంట్రాక్టర్,, కరెంటు ఆదికారులకు ఏలాంటి సమాచారం ఇవ్వక పోవడం, వారికేమి పట్టనట్లు, నిర్లక్ష్యంగా విద్యుత్ స్థంభాలను రోడ్డు మధ్యలోనే ఉన్నా,నిర్మాణాలు చేపట్టడం వారి, నిర్లక్షయానికి నిదర్శనమని, ఇకనైనా అధికారులు స్పందించి కరెంటు స్థంబాలను షిఫ్టింగ్ చేయాలనీ కోరుతున్నారు

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మాడుగులపల్లి, మే 22 ప్రభాత వార్త

మండలంలోని ఇసుక భావి గూడెం గ్రామానికి చెందిన మంచికంటి జలంధర్ రెడ్డి (38) అనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలిసిన, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ అన్నివేళల అండగా ఉంటుందని అన్నారు.వారి వెంట సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచి కంటి నాగి రెడ్డి, పుట్ట రాజయ్య, పుట్ల మల్ రెడ్డి, కాంగ్రెస్ యువనాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, గౌని నిరంజన్ తదితరులున్నారు

వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో విస్తృత సేవ కార్యక్రమాలు

నేరేడుచర్ల మే 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టారు, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం, చలివేంద్రం ప్రారంభం, నేరేడుచర్ల ఎస్ఐ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఏ సైదిరెడ్డిని సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, ఎస్ ఐ ఏ సైదిరెడ్డిలు ప్రారం భించగా కొత్త లక్ష్మణ్ పద్మల మనమరాలు శారీ సహకారంతో మజ్జిగ ,పెరుగన్నం పంపిణీ చేశారు, పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పోలిశెట్టి వాసవి, అనంతుల లిఖిత, కట్టమూరి అక్షిత, సుగ్రీవ హాసిని, గజ్జల నాగ హర్షిత లను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మా నించారు, ఎస్ ఐ సైదిరెడ్డిని శాలువాతో సన్మానించారు ఆయా కార్యక్రమాలలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి , వాసవి క్లబ్ మాజీ

జిల్లా ఇన్ చార్జి లురాచకొండ శ్రీనివాసరావు,కొత్త లక్ష్మణ్ ,కందిబండశ్రీనివాసరావు, వీరవెల్లి శ్రీలత,వాసవి క్లబ్ కార్యదర్శి చెరుకు రాము, కోశాధికారి చారగుండ్ల వెంకటేశ్వర్లు,వనితక్లబ్ కార్యదర్శి రేపాల ఉర్మిలా, కోశాధికారిజగిని శివాని,వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు బోనగిరి అంజయ్య. ఊటుకూరి నటరాజు, మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు, చెరువు సంఘం చైర్మన్ పెరబోయిన వీరయ్య,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పల పుల్లయ్య, తడకమళ్ళపరమేశం,పాల్వాయిగోపాలకృష్ణ.సుగ్రీవ వెంకట గురునాథం,.గజ్జల కోటేశ్వరరావు, నీలశ్రీనివాసు. గుంటూరుశ్రీనివాసు, కట్టమూరిమధు, అనంతల సత్యనారాయణ,చందా కిషన్ పాల్గొన్నారు ,

కొనసాగుతున్న ఎండ తీవ్రత

రాత్రి సమయంలోను తగ్గని ఉష్ణోగ్రతలు

వేడిగా ఉంటున్న తాగునీరు

నేరేడుచర్ల మే 12 ప్రభాతవార్త ప్రస్తుత వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండడం వేసవి తాపం కొనసాగుతుండడంతో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు, రాత్రి పగలు తేడా లేకుండా ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో ఉక్కపోతతో ప్రజల సతమతమైపోతున్నారు, గతంలో మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ సాయంకాలం రాత్రి సమయాలలో తీవ్రత తక్కువగా ఉండి కొద్దిపాటి చల్లటి గాలులు వీస్తుండ డంతో ఉపశమనం పొందేవారు కానీ ప్రస్తుతం పగలు రాత్రి తేడా లేకుండా ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో పిల్లలు, వృద్దులు తట్టుకోలేకపోతున్నారు, తెల్లవారుజామునుండే వేసవి తీవ్రత కొనసాగుతుండడంతో వాకింగ్ వెళ్లే వారు సైతం ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారు, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు42 డిగ్రీల నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి, ఉదయం 10 గంటల నుండి భానుడి ప్రతాపాన్ని తట్టుకోలేక గృహాలకే పరిమితమవుతున్నారు, వీధులన్నీ జనసంచారం లేక కర్ఫ్యూ వాతావరణ కనపడుతుంది, ప్రజలు వీధులకు రాకపోవడంతో వ్యాపార వాణిజ్య సంస్థలు వెలవెలబోతూ కనిపిస్తున్నాయి, వీధి వ్యాపారులు చిరు వ్యాపారులు వ్యాపారం లేకపోయినా ఎండలో ఉండాల్సి రావడంతో తమ సంపాదనంతా శీతల పానీయాలకే సరిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా బావులలోని నీరు, బోర్లలోని తాగునీరు సైతం వేడిగా ఉంటుండడంతో తాగలేక పోతున్నామని ప్రజలు వాపోతున్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ద్విచక్ర వాహన చోదకులు పాద చారులు ప్రయాణించలేకపోతున్నారు, వేసవికాలంలోతీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు ఈ విధంగా తెలియజేస్తున్నారునీరు ఎక్కువగా తాగాలని ఎండలో బయటకు వెళ్లే ముందు, దాహం వేయకపోయినా మంచి నీరు, నిమ్మరసం, లేదా ఓఆర్ఎస్ తీసుకోవాలని. తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలి. పండ్ల రసాలు, మజ్జిగ వంటివి శరీరాన్ని హైడ్రేట్గా ఉంచుతాయని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగు, టోపీ, లేత రంగు కాటన్ దుస్తులు సన్ గ్లాసెస్ ఉపయోగించాలని వృద్ధులు, చిన్నారులు, గర్భిణీ స్త్రీలు మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని సూచించారు

భూ నిర్వాసితులకు సరైన పరిహారం అందించాలి

హుజూర్ నగర్ టౌన్, మే 22 ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మగ్దుం నగర్ సమీపంలో గల సర్వే నెంబర్ 1041 లో ఫుడ్ పార్క్ కొరకు చేపడుతున్న 138 ఎకరాల భూసేకరణలో భాగంగా భూమిని కోల్పోతున్న రైతులకు సరైన సమగ్ర నష్టపరిహారం అందిం చి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో భూమిని కోల్పోతున్న రైతులకు పూర్తిస్థాయి పరిహారం అందించాలని కోరుతూ హుజూర్ నగర్ ఆర్డీవో వి. శ్రీనివాసులకు భూ నిర్వాసితులు, నాయకుల తో కలిసి ఆమె వినతి పత్రం అందించి మాట్లాడుతూ భూమిని కోల్పోతు న్న ప్రతి రైతుకు ఎకరాకు 40 లక్ష లు పరిహారము ఇవ్వాలని, కుటుంబ సభ్యుల లో ఒకరికి ఉద్యోగం, మోడల్ కాలనీ లో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు, గతంలో రంగారెడ్డి జిల్లా లో రైతుల కు ఇచ్చిన మాదిరిగా ఎకరాకు 800 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి సేకరించిన భూములను కేవలం ఫుడ్ ప్రాసెసిం గ్ పరిశ్రమలకు వినియోగించాలని కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని అన్నారు, భూమిని కోల్పోయిన రైతుల్లో ఎవరికైనా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆసక్తి ఉంటే వారికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు సంఘం నాయకు లు కంబాల శ్రీనివాస్ జక్కుల రమే ష్, భూ బాధితులు పశ్య అరుణ్ కుమార్ రెడ్డి, చెన్నగాని వికాస్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొ న్నారు

క్రీడలను ప్రోత్సహించాలి

ఎస్సై శ్రీకాంత్ గౌడ్

గరిడేపల్లి, మే 22, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని కల్మలచెరువు గ్రామంలో స్థానిక యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా పోటీల ద్వారా నైపుణ్యం గల క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నైపుణ్యం గల క్రీడాకారులు ఆటలలో పాల్గొని తమ సత్తాను చాటుకుని ఉత్తమ ప్రదర్శనను అందించాలని ఆయన కోరారు. టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులందరూ గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవి సెలవల్లో ఇటువంటి క్రీడలను నిర్వహించే యువతను అందరూ ప్రోత్సహించి సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. క్రీడాకారులు ఈ టోర్నమెంటులో ఉత్తమ ప్రదర్శనలు ప్రదర్శించి విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కల్మలచెరువు గ్రామ యువజన సంఘం, క్రీడా పోటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

ఇందిరాల ప్రేమ్ కుమార్ మరణం డివైఎఫ్ఐకు తీరని లోటు

హుజూర్ నగర్ టౌన్, మే 22, ప్రభాతవార్త.

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఇందిరాల ప్రేమ్ కుమార్ అకాల మరణం డివైఎఫ్ఐ కు తీరని లోటని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ అన్నారు. శుక్రవారం దివంగత ఇందిరాల ప్రేమ్ కుమార్ భౌతికకాయంపై ఆయన స్థానిక డివైఎఫ్ఐ నాయకు లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలిపి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇంది రాల ప్రేమ్ కుమార్ సిపిఎం పార్టీ సభ్యుడిగా, డివైఎఫ్ఐ నాయకుడిగా యువజన, విద్యార్థి కార్మిక సమస్యలపై చురుకుగా పనిచేస్తూ ప్రజా ఉద్యమాలు నడిపారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, అధ్యక్షుడు ఇందిరాల నరేష్, రామాల అనిల్, నక్కినబోయిన శంకర్, గొబ్బి రాము, గురుమూర్తి, వేణు, పవన్, సుమన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీల కరపత్ర ఆవిష్కరణ

హుజూర్ నగర్ టౌన్, మే 22, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24 వ పట్టణ పరిధిలోని గడ్డిరెడ్డి ఫంక్షన్ హాల్ లో గల స్విమ్మింగ్ పూల్ లో నిర్వహించే సూర్యా పేట జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీల కరపత్రం ను మున్సిపల్ చైర్మన్ డి.శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీ రు మల్లికార్జున్ రావు, సూర్యాపేట విద్యుత్ శాఖ ఎస్ ఈ ఎం శ్రీనివాస్, డి ఈ వెంకటకృష్ణయ్యలు శుక్రవా రం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ శారీరక వ్యాయామంలో ఈత కు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలు హుజూర్ నగర్ లో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ బి శ్రీనివాస్, ఏఈ రాంప్రసాద్ జానీ మియా తదితరులు పాల్గొ న్నారు

ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్ళచెరువు మే 22 ప్రభాతవార్త: స్థానిక శ్రీదుర్గాదేవి, శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి, శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో శుక్రవారం సంధర్భముగా అమ్మవార్లకు సామూహిక సహస్ర నామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా లలో పెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, భాణు కిరణ్శర్మ, సాయిమహేశ్ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రద్ధ చూపని సర్పంచులు....

నత్తకే నడక నేర్పుతున్న నిర్మాణాలు....
సగం కంటే తక్కువగా పూర్తయిన
ఇందిరమ్మ ఇండ్లు.....
లబ్ధిదారులకు కంటనీరు పెట్టిస్తున్న మేస్త్రీలు...

.. రాజాపేట మే 22 ప్రభాతవా ర్త

పేద నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాజపేట మండలంలో నతకే నడక నేర్పినట్లుగా ఉంది. సగం కంటే తక్కువ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం అందుకు నిదర్శనం. మండలంలో కొందరు సర్పంచులు మాత్రమే నూరు శాతం ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేందుకు కృషి చేస్తుండగా మిగిలిన వారు శ్రద్ద చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి. దీంతో పనుల్లో వేగం తక్కువగా ఉంది. మండలంలో 23 గ్రామపంచాయతీలో 484 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా కేవలం 190 ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయి. మరో 87 ఇండ్లు పూర్తి అయ్యే దశలో ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. జూన్ 2వ, తేదీ నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ పరిస్థితులు మాత్రం ఆ విధంగా కనబడడం లేదు. జాల గ్రామంలో 12 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా కేవలం రెండు మాత్రమే పూర్తయ్యాయి. కొత్తజాల లో ఐదు ఇండ్లు మంజూరు కాగా కేవలం ఒక ఇల్లు మాత్రమే పూర్తయింది. మండల కేంద్రమైన రాజాపేట లో కూడా ఇండ్ల నిర్మాణాలు వేగంగా సాగడం లేదు. 41 ఇండ్లు మంజూరీ కాగా 15 ఇండ్లు పూర్తయ్యాయని మరో 5 ఇండ్లు పూర్తి అయ్యే దశలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. చల్లూరు లో 27 కు గాను ఐదు ఇండ్లు, కాల్వపల్లి లో 20 ఇండ్లకు గాను ఐదు ఇండ్లు , పాము కుంటలో 24 ఇండ్లకు గాను ఆరు ఇండ్లు, దత్తత గ్రామమైన బూరుగుపల్లి గ్రామానికి 28 ఇండ్లు మంజూరు కాగా కేవలం నాలుగేండ్లు మాత్రమే పూర్తయ్యాయని అధికారుల లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. కాగా రఘునాథపురం గ్రామానికి 43 ఇండ్లు మంజూరి కాగా 27 ఇండ్లు పూర్తి కావడంతో పాటు మరో 10 ఇండ్లు పూర్తయ్య దశలో ఉన్నట్లు కలెక్టర్ కు పంపిన నివేదికలు చెబుతున్నాయి. లక్ష్మక్క పల్లి గ్రామానికి 8 ఇండ్లు మంజూరు కాగా 4 పూర్తి త్వరలోనే మిగిలిన 4 పూర్తికానున్నట్లు గృహనిర్మాణ శాఖ అధికారులు చెబుతున్నారు. రఘునాథపురం, లక్ష్మక్కపల్లి గ్రామాల లబ్ధిదారులను ఆయా గ్రామాల నాయకులు ప్రోత్సహిస్తూ నూరు శాతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కోసం కష్టపడుతూ అడుగులు వేస్తున్నారు. పరిస్థితిని బట్టి చూస్తే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో కోతపడే ప్రమాదం కనిపిస్తుంది. ముఖ్యంగా మేస్త్రీల అలసత్వం, వారి స్వార్థం కోసం కొందరు మేస్త్రీలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఖర్చును మూడు రెట్లు పెంచి లబ్ధిదారులను ఆర్థికంగా నష్టపెడుతూ అవస్థలు పడేలా చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడితే 8 లక్షల రూపాయల లోపు డబ్బులు మాత్రమే ఖర్చు అయ్యే పరిస్థితులు ఉండగా కొందరు మేస్త్రీలు స్వార్థం కోసం 12 నుండి 15 లక్షల రూపాయల ఖర్చు అయ్యేలా అదనంగా పనులు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై అడ్డగోలు ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. ఎలివేషన్ ప్రహరీ గోడ లాంటి నిర్మాణాలు చేస్తూ మేస్త్రీలు నానా తిప్పలు పెడుతున్నారు. బూరుగువల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు మెటీరియల్ తో సహా ఎనిమిది లక్షల వరకు మేస్త్రీలు చేపట్టగా, ఇతర గ్రామాల్లో 12 నుండి 13 లక్షల రూపాయల వరకు మేస్త్రీలు కాంట్రాక్టు తీసుకొని లబ్ధిదారులకు కంటనీరు పెట్టిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులు కూడా నోరు మెదపకుండా లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు. దీంతో కొందరు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోకుండా తప్పని పరిస్థితుల్లో మంచి రోజులు ఉన్నాయనే ఉద్దేశంతో గృహప్రవేశం చేసుకున్నారు. ఏది ఏమైనా రాజపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కాకపోవడం తో ఈ ప్రభావం రెండో విడత ఎంపికపై పడనున్నట్లు అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న జీరో కరెంటెడ్ లో మొదటి స్థానంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

కొండ పైన వ్యాపారులకు మాత్రమే వత్తాసు పలికిన ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట మే 22, (ప్రభాత వార్త

):యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లోని కొండ పైన ఉన్న వార్తక వ్యాపారులకు మాత్రమే స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వత్తాసు పలకడం సిగ్గుచేటని బిజెపి నాయకులు తెలిపారు ఈ సందర్భంగా స్థానిక బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కరె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యాదగిరిగుట్టలోని కొండపైన ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసి అతి తక్కువ కిరాయి దేవస్థానం కడుతూ కొత్తవారికి ఉపాధి కల్పన లేకుండా భక్తులను దోపిడీ చేస్తున్న వర్తక వ్యాపారులకు మద్దతుగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 10 ఏళ్ల పొడిగించాలని సిఫారసు చేయడం నిజంగా సిగ్గుచేటని ఆయన అన్నారు. కొండపైన వర్తక వ్యాపారం దేవస్థానం ఎమ్మెల్యే సొంత ఆస్తా అని ప్రశ్నించారు. కోట్ల ఆస్తిపరులు

అయినటువంటి వర్తక వ్యాపారులకు పేదలుగా పేర్కొని తిరిగి వారిని పొడిగించాలని ఈవో కు సిఫారసు చేయడం నిజంగా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో రోజుల నుండి యాదాద్రి లోని వివిధ రాజకీయ పార్టీలు నిరుద్యోగ యువకులు అందరూ కలిసి పోరాటం చేస్తుంటే ఇవేమీ పట్టనట్టు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొండపల్లి దారులను టెండర్ లేకుండా రెన్యువల్ చేయాలని ఎలా సిఫారసు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలోని ఎంతోమంది రైతులు తమ భూములను కోల్పోయి దుకాణాలను కోల్పోయి ప్లాట్లను కోల్పోయి వాళ్ళకు సరైన నష్ట పరిహారం ఇప్పించకుండా ఇలా ధనికులకు వత్తాసు పలకడం సరైన నిర్ణయం కాదని అన్నారు. కొండపైన గల దుకాణదారులు ఏం కోల్పోయారని వీళ్ళను తిరిగి పొడగింపు ఇస్తారని ప్రశ్నించారు. కావున తక్షణం ఆ లేఖను ఉపసంహరించు కొని వర్తక సంఘం రద్దుచేసి స్థానికులకు షాపులు వచ్చేలాగా వేలం వేయాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. లేని పక్షంలో ముమ్ముందు ఇంకా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ ,మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుందర్, లంకలపల్లి శ్రీనివాస్ ,పట్టణ కార్యదర్శులు ఆవల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్ ,పలుగుల సురేష్, మిర్యాల కృష్ణ, వంశీ, మెరుగు వెంకటేష్, నవీన్, శివర్వతి వంశీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు చేయాలి: టి రక్షణ సేన

ఆలేరు, మే 22 ప్రభాతవార్త :

రైతులు పండించిన వరి ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి కందాడి మణిపాల్ రెడ్డి నాయకత్వంలో ఆలేరు గేట్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా రైతులతో కలిసి వినూత్నంగా బతుకమ్మ ఆడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కందాడి మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ యార్డులు, ఐకేపీ కేంద్రాల్లో రైతులు వడ్ల అమ్మకాల కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులు ఎండల్లో కొనుగోలు కేంద్రాల వద్ద పడిగావులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాత్రం సైకిల్ యాత్రలతో కాలక్షేపం

చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు కష్టపడి పండించిన పంట చేతికొచ్చినా కొనుగోలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చొరవ తీసుకొని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గోశాలకు పశుగ్రాసం విరాళంగా అందజేత

తుర్కపల్లి, మే 22 ప్రభాతవార్త తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి తమ తల్లిగారైన సుక్కమ్మ వ్యవసాయ క్షేత్రం నుండి రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలకు సుమారుగా 120 కట్టల పశుగ్రాసాన్ని విరాళంగా అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో గల గోశాలకు ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని పశువులకు పశుగ్రాసాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

రాత్రి వేళలో తహసిల్దార్ బృందం నిఘా.....
అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత...

. రాజాపేట మే 22 ప్రభాతవా

నమ్మదగిన సమాచారం మేరకు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ రాత్రి వేళలో అక్రమ ఇసుక రవాణా పూర్తిగా అరికట్టి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కష్టపడుతున్నారు. రఘునాధపురం వాగులో రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను తహసిల్దార్ వల్లపు ప్రదీప్ బృందం పట్టుకుని పోలీసులకు అప్పగించారు. జీపీవో గజ్వేల్ కవిత ఫిర్యాదు మేరకు ఎస్సై లింగారెడ్డి కేసు నమోదు చేశారు. యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పూర్మ రాజేష్, వేముల చందు అనే డ్రైవర్లు, ట్రాక్టర్ యజమాని బెదరబోయిన రాములు సూచనల మేరకు అక్రమంగా ఇసుక తరలించారు. ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా నూరు శాతం అరికట్టేందుకు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ చేస్తున్న ఎనలేని కృషి, సాహసం పట్ల అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

లాఫలకం ధ్వంసం పై కేసు నమోదు

రాజాపేట మే 22 ప్రభాతవా

రాజాపేట మండలం కాల్వపల్లి పొట్టిమర్రి మధ్యలో గల బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన శిలాఫలకం దిమ్మ కూల్చివేతపై పోలీసులు కేసు నమోదు చేశారు. కల్వపల్లి మాజీ సర్పంచి ఇంజ నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది

ఉపాధి కూలీలకు పెరుగన్నం, మజ్జిగ ప్యాకెట్లు.

రాజాపేట మే 22 ప్రభాతవా

రాజపేట మండల కేంద్రానికి చెందిన 8వ, వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉపాధి కూలీ పని చేస్తున్న కూలీలకు పెరుగన్నం మజ్జిగ ప్యాకెట్లను స్వయంగా అందజేశారు. ఉపాధి కూలీ పని చేస్తున్న స్థలానికి వెళ్లి కూలీలకు పెరుగన్నం స్వయంగా వడ్డించి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మరుసటి రోజు నిమ్మరసాన్ని ఇవ్వనున్నట్లు గుర్రం శ్రవణ్ కుమార్ చెప్పారు. గుర్రం శ్రవణ్ కుమార్ అందిస్తున్న సేవా సహాయ కార్యక్రమాలకు కృతజ్ఞతలు చెబుతూ ఉపాధి కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్ర మాల్లో ముందుంటున్న గుర్రం శ్రవణ్ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నారు. ఆయన సేవలు ఆదర్శంగా ఉన్నాయని పలువురు కితాబిచ్చారు. ఉపాధి కూలీలకు అందించిన సహాయ సహకా రం పట్ల ఇన్చార్జి ఎంపీడీవో అల్లం ఇన్నారెడ్డి, ఈజీఎస్ ఏపీవో కర్ణాకర్, వార్డు సభ్యులుఅంకతి భాస్కర్‌లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

నూతన మండల అధ్యక్షుడు అశోక్ కు సన్మానం

ఆలేరు మే 22 ప్రభాతవార్త :

ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గంధమల్ల అశోక్ శర్భనపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదాపురం సురేష్ ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనం గా సన్మానించరు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్,సీత శ్రీహరి, కారే రమేష్, గడ్డమీద నరేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం

ప్రజా ప్రభుత్వంలో మాలలకే సీట్లు, పదవులుప్రతి నియోజకవర్గంలో 50 వేల మాదిగ ఓటర్లుమాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారంమాదిగల మహాశక్తి జండా ఎగరాలని పిలుపు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేటరూరల్,మే 22 (ప్రభాతవార్త):

ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జే ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్లు, కమ్మలు వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను, బహుజన కులాలను పావులుగా, ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాల కు వణుకు పుడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందటంలో పాలకులు నిర్లక్ష్యం వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య, దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్, కేవీ, మాచర్ల సైదులు, డేవిడ్, మస్తాన్, దయానంద్, జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు

తాడి మ్యూజికల్ ఫెస్టివల్ గౌడులపై పెద్ద కుట్ర

తుంగతుర్తి . మే 22. (ప్రభాతవార్త):

మ్యూజికల్ ఫెస్టివల్ కార్యక్రమం గౌడలఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామ గౌడ సంఘ సభ్యులతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తాడి మ్యూజికల్ ఫెస్టివల్ పేరుతో జరుగుతున్న కుట్రను గౌడ సంఘం సభ్యులందరూ వ్యతిరేకించాలని అన్నారు . ఎక్సైర్నియ ఈకో పార్క్ యజమాని రామ్ దేవ్ రావ్ ఆధ్వర్యంలో ఈనెల 24 న తాడి మ్యూజికల్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాటి చెట్టు, కల్లుగీత వృత్తి అనేవి గౌడుల జీవనాధారం మాత్రమే కాకుండా తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకత అనిఅన్నారు .ఒకవైపు కల్లుగీత కార్మికులు వృత్తిని కాపాడుకుంటూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతుంటే మరోవైపు కార్పొరేట్ వ్యవస్థ తాడి పేరుతో ఈవెంట్లు నిర్వహించి కోట్ల రూపాయల వ్యాపారం చేయాలని చూడడం దారుణమని అన్నారు .కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తాయి అని ప్రశ్నించారు. రామ్ దేవ్ రావ్ పార్కులు అక్రమంగా ఏర్పాటుచేసిన తా టిచెట్ల స్థలాన్ని గీత కార్పొరేషన్ కు అప్పగించి ట్యాంకు బండి పై ఏర్పాటు చేసుకున్న గౌడ ఆత్మగౌరవ నీరా కేఫ్ కళ్ళు గీత వృత్తిదారులు, కళ్ళు గీత కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో గౌడుల జీవనోపాధికి భరోసా కలుగుతుందని తెలిపారు. ఈనెల 24న జరగబోయే తాడి మ్యూజికల్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. అగ్రకుల కార్పొరేట్ వ్యవస్థాపకుడు రామ్ దేవ్ రావ్ వెనక్కి తగ్గకపోతే రాబోయే కాలంలో గౌడ కుల ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంక్షేమ కల్లుగీత సంఘ నాయకులు గుండ గాని నాగరాజు గౌడ్, వెలిశాల మల్లేష్ గౌడ్ ,ముత్తయ్య గౌడ్ ,సుధాకర్ గౌడ్, సాగర్ గౌడ్ ,వెంకటయ్య గౌడ్, లింగన్న గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

సద్దలు చెరువును రాష్ట్రంలోనే ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

సూర్యాపేట, మే 22 (ప్రభాత వార్త) :

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దలు చెరువును మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. శుక్రవారం వారు సద్దలు చెరువును సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. డాక్టర్ రమేష్ తన స్థలం నుంచి 10 ఫీట్ల భూమిని సద్దలు చెరువు అభివృద్ధి కోసం కేటాయించడం అభినందనీయమని కొనియాడారు. సూర్యాపేట మున్సిపాలిటీతో పాటు మొత్తం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుతం రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో రూ.15 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి, దేశంలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా హ్యాంగింగ్ బ్రిడ్జి నిర్మాణానికి టూరిజం శాఖతో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. సద్దలు చెరువు సమీపంలో దేవాలయం ఉండటం వల్ల ఇక్కడికి వచ్చే ప్రజల్లో ఆధ్యాత్మిక భావన కూడా పెంపొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సూర్యాపేట పట్టణంలోని 48 వార్డుల్లో ఇంకా మిగిలిన అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సూర్యాపేటను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి రమణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజాద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, సంద్రపాటి విజయ్ కుమార్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట
వార్త

వడదెబ్బలపై అప్రమత్తంగా ఉండాలి

. తుంగతుర్తి. మే 22. (ప్రభాతవార్త):

ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గాజుల చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వడదెబ్బతో మృతి చెందిన చర్లపల్లి సోమయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు మినహా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు తరచూ నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తలనొప్పి, అధిక చెమటలు, నీరసం, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వడదెబ్బల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు. వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండటం ద్వారా వడదెబ్బలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ సతీష్ కుమార్, సీహెచ్ఓ శ్రీనివాస్ రాజ్, హెచ్ఈఓ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్లు కృష్ణమూర్తి, గాజుల సోమన్న, యాదగిరి, చారి, ఏఎన్ఎంలు భారతి, శైలజతో పాటు ఆశా కార్యకర్తలు ఉమ, సునీత పాల్గొన్నారు

వడదెబ్బతో మృతి చెందిన సోమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

తుంగతుర్తి. మే 22. (ప్రభాతవార్త):

కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పని చేస్తుహ్నామాలీ చర్లపల్లి సోమయ్య (65) వడదెబ్బ కు శుక్రవారం మృతి చెందాడు. తుంగతుర్తి లీలితి మండల సామేలు ఆదేశానుసారం,తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు , తహసిల్దార్ దయానందం , ఎస్సై క్రాంతి కుమార్ చర్లపల్లి సోమయ్య పార్థివదేహా నికి నివాళులు అర్పించి మృతుని భార్యకు తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం నుంచి 10,000 పదివేల రూపాయలు దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో వడదెబ్బకు గురి అయ్యి మరణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అందించే నాలుగు లక్షల రూపాయల ఎక్సేషియానుఅందించాలని ఎమ్మార్వో దయానందం , ఎస్ఐ క్రాంతి కుమార్ కు సూచన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపటి పిహెచ్సి డాక్టర్ లింగమూర్తి. వైద్య సిబ్బంది. సొసైటీ సీఈవో షేర్ల యాదగిరి. మహేష్. ఉమేష్. తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

చౌటుప్పల్, మే 22 ప్రభాతవా

మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తో పాటు తన రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని నాయకుడు, శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై ఆయన ఆశయ సాధనలో సైనికుడిగా పనిచేస్తున్న నియోజకవర్గ నాయకులు పబ్బు రాజు గౌడ్ పై బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా నిరాధార, అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేకనే బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఒక బీసీ బిడ్డ కష్టపడి, ఆర్థికంగా బలపడి సొంతంగా ఒక కారు కొనుక్కుంటే కూడా ఓర్వలేకపోతున్నారని, బీఆర్ఎస్ నేతల కుటిల బుద్ధిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. పచ్చ కామెర్ల వానికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడి, డబ్బే పరమావధిగా బతికిన వారికి, తాము కష్టపడి సంపాదించుకున్నా అవినీతిలాగే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. తామంతా నిక్కచ్చైన, నిజాయితీ గల నాయకుడు రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీలో గానీ, మునుగోడు నియోజకవర్గంలో గానీ అవినీతికి తావులేదని స్పష్టం చేశారు. తమపై చేస్తున్న ఆరోపణలకు సంబంధించి బీఆర్ఎస్ నాయకుల వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని ఈ సందర్భంగా వారు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నాయకులు, వారి అనుకూల పింక్ మీడియా, పెయిడ్ సోషల్ మీడియా

అకౌంట్లు కలిసి ఎన్ని కుట్రలు చేసినా, అసత్యాలు ప్రచారం చేసినా తెలంగాణ సమాజానికి, మునుగోడు ప్రజలకు రాజగోపాల్ రెడ్డి గుణగణాలు ఏంటో బాగా తెలుసని నాయకులు పేర్కొన్నారు. ఇంకొకసారి ఇలాంటి పెయిడ్ ఛానళ్లు, అకౌంట్ల ద్వారా అసత్య వార్తలను ప్రచారం చేస్తే బీఆర్ఎస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ , సుర్వి నర్సింహగౌడ్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా నందికొం సాగర్ తీరంలో సరికొత్త హంగులు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 22

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాగార్జునసాగర్ జలాశయం, చారిత్రక నేపథ్యం ఉన్న నందికొండ పట్టణం త్వరలోనే సరికొత్త రూపురేఖలను సంతరించుకోనున్నాయి. నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయి పర్యాటక హబ్‌గా, అలాగే విదేశీ తరహా డెస్టినేషన్ వెడ్డింగ్స్ వేదిక గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకంలో భాగంగా నందికొండలోని బుద్ధవనం ప్రాజెక్టును అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా మార్చే పనులు వేగంగా సాగుతున్నాయి. సుమారు రూ. 25 కోట్ల వ్యయంతో ఇక్కడ అత్యాధునిక డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, గ్రీన్ టూరిజం ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. ఇటీవల బుద్ధవనంలో ప్రతిష్ఠించిన భగవాన్ బుద్ధుని పవిత్ర అస్థికలు అంతర్జాతీయ పర్యాటకులను, ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాల బౌద్ధ భిక్షువులను భారీగా ఆకర్షిస్తున్నాయి. తెలంగాణ పర్యాటక శాఖ నందికొండ, సాగర్ బ్యాక్ వాటర్స్ పరిసరాలను అంతర్జాతీయ వివాహ వేదికలుగా మార్చాలని నిర్ణయించింది, ప్రకృతి

రమణీయత, కృష్ణా నది అందాలు కలగలిసిన నందికొండ హిల్ కాలనీ పరిసర ప్రాంతాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో లగ్జరీ రిసార్టులు, టెంట్ సిటీలు, ఫ్లోటింగ్ డెక్స్ (నీటిపై తేలియాడే వేదికలు) ఏర్పాటు చేయనున్నారు. ఇది స్థానిక యువతకు వందలాది ఉపాధి అవకాశాలను తెచ్చిపెట్టనుంది, అలాగే నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక వ్యాపారాలు ఊపందుకుంటాయి. స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి నాయకత్వంలో నందికొండ పట్టణ మోలిక వసతుల కల్పనకు, పర్యాటక ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం అని మున్సిపల్ వర్గాలు తెలిపాయి. సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం పెరిగినప్పుడు నందికొండ నుంచి శ్రీశైలానికి నడిచే లగ్జరీ క్రూయిజ్ (లాంచీ) ప్రయాణం ఇప్పటికే పర్యాటకులను అలరిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ పర్యాటక హంగులు పూర్తిగా అందుబాటులోకి వస్తే, నందికొండ పట్టణం గ్లోబల్ టూరిజం మ్యాప్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం ఖాయం అని స్థానిక ప్రజలు పర్యాటక ప్రేమికులు ఆశిస్తున్నాను

ప్రజల నమ్మకమే పోలీస్ బలం

రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు వరె వెంకటేశ్వర్లు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

ప్రజల విశ్వాసం, సహకారమే పోలీస్ వ్యవస్థకు అసలైన బలమని తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యుడు వరె వెంకటేశ్వర్లు అన్నారు. పోలీస్ అధికారులు క్రమశిక్షణ, నిష్పక్షపాత వైఖరి, సేవా దృక్పథంతో పనిచేసినప్పుడే ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఏర్పడుతుందని పేర్కొన్నారు. శుక్రవారం మోత్కూరులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజల్లో పోలీసుల పట్ల ఉన్న భయం, ఆందోళనలు తగ్గిపోయాయని తెలిపారు. ప్రస్తుతం సామాన్య ప్రజలు కూడా ధైర్యంగా ఉన్నతాధికారులను కలిసి తమ సమస్యలను, అక్రమాలను నేరుగా తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడంలో మీడియా, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ కీలకంగా పనిచేస్తోందని, ప్రజల సమస్యలతో పాటు విధి నిర్వహణలో పోలీస్ అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళల

రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విభాగాల్లో జవాబుదారీతనం పెరిగిందని, దాని ప్రభావంతో అవినీతి గణనీయంగా తగ్గిందన్నారు. తాను ఆర్‌టీఐ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో 10 నుంచి 12 వేల కేసులను పరిష్కరించినట్లు గుర్తుచేశారు. సమాజంలో ఇప్పటికీ చాలా మందికి ఆర్‌టీఐ చట్టంపై పూర్తి అవగాహన లేదని, ప్రజల్లో చైతన్యం పెరిగితేనే అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పారు. నిజాలు వెలికితీసే విలేకరులను, సమాచారం సేకరించే ఆర్‌టీఐ కార్యకర్తలను బ్లాక్‌మెయిలర్లుగా ముద్రవేసి దాడులు చేయడం దురదృష్టకరమని ఖండించారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకుని ప్రశ్నించే ధైర్యం పెంపొందించుకున్నప్పుడే సమాజంలో పారదర్శకత, జవాబుదారీతనం మరింత బలోపేతం అవుతుందని వరె వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

చౌటుప్పల్ వార్త

గ్రామ అభివృద్ధే లక్ష్యం

వాసంశెట్టి అరుణ కిషన్ రావు

మోతె, మే 22 ప్రభాత వార్త..

గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ వాసంశెట్టి అరుణ కిషన్ రావు అన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా మోటార్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని చెప్పారు. గ్రామ ప్రజలకు మోలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రోడ్లు, పారిశుద్ధం, వీధిదీపాలు, తాగునీటి సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ లింగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

ఆలేరు రెవెన్యూ డివిజన్‌తో పాటు పెండింగ్ అభివృద్ధి పనులపై సీఎం స్పష్టత ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్

యాదాద్రి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి నేడు యాదగిరిగుట్టలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో ఆలేరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై నిర్ణయాత్మక ప్రకటనలు చేయాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆమె పలు అభివృద్ధి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆలేరు ప్రాంతాన్ని ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారని ఆమె తెలిపారు. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అనిత రామచంద్రన్ భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు రెవెన్యూ పరిపాలన, ప్రోటోకాల్ అంశాలను పరిశీలించి ఆలేరు కొత్త రెవెన్యూ డివిజన్ అవసరంపై ప్రభుత్వానికి నివేదిక పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రతిపాదన అమలుతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం ఉండదని, వెంటనే ప్రకటన చేయాలని కోరారు. తిరుమలాపూర్‌లో గతంలో శంకుస్థాపన చేసిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని ఆమె విమర్శించారు. గంధమల్ల రిజర్వాయర్ పనులను వేగవంతం చేయడంతో పాటు నిర్వాసితులకు ఒప్పందం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను కూడా తక్షణమే ప్రారంభించాలని కోరారు. నియోజకవర్గంలో అక్రమ క్రషర్లు, ఇసుక రవాణా కారణంగా రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న రహదారులకు వెంటనే రీనివల్ పనులు చేపట్టడంతో పాటు పెండింగ్‌లో ఉన్న హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్, టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే టెండర్లు ఖరారైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులను గోదావరి జలాలతో నింపే చర్యలు తీసుకోవాలని, ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఒక ఐటీ పరిశ్రమను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

యాదాద్రి అభివృద్ధి పనులకు మోక్షం ఎప్పుడూ..? ,

నిలిచిపోయిన ప్రాజెక్టులు.. ఇబ్బందుల్లో భక్తులు, అర్చకులు,

కేసీఆర్ హయాంలో ప్రారంభమైన పనులు.

. కాంగ్రెస్ ప్రభుత్వంలో నత్తనడకన కొనసాగుతున్న అభివృద్ధి

యాదగిరిగుట్ట మే 22, (ప్రభాత వార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి పేరుతో ఒకప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యాదాద్రి క్షేత్రం ప్రస్తుతం అసంపూర్తి పనులు, నిలిచిపోయిన ప్రాజెక్టులు, వసతుల కొరతతో భక్తులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి

ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ప్రత్యేక దృష్టి సారించి యాదాద్రిని తిరుమలకు దీటైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సుమారు 1250 కోట్లతో భారీ ప్రణాళికలు రూపొందించారు. ఆలయ పునర్నిర్మాణం నుంచి టెంపుల్ సిటీ వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైనప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనుల పురోగతి మందగించడం స్థానికులు, భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. యాదాద్రికి వచ్చే లక్షలాది మంది భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో నిర్మించిన అనేక దుకాణ సముదాయాలు ఇప్పటికీ ఖాళీగానే కనిపిస్తున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లు పూర్తయినా, వాటిని దుకాణదారులకు కేటాయించకపోవడం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం గండి పడుతుంది. దేవస్థాన వ్యవస్థలో సరియైన పారదర్శక త లేకపోవడం, కేటాయింపుల్లో జాప్యం వంటి అంశాలపై వ్యాపార వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఇక ఆలయ సేవలో నిత్యం పాల్గొనే అర్చకుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. అర్చకుల



కోసం నిర్మించాల్సిన వసతి గృహాలు సంవత్సరాలుగా మరుగునపడి ఇప్పటివరకు వాటి ఊసే లేకుండా పోయింది. దీంతో అనేక మంది అర్చకులు అద్దె గదుల్లో లేదా తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగిస్తున్నారు. కొండపైన అర్చకులకు సరియైన టాయిలెట్స్ లేకపోవడం వల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారింది కొంతమంది అర్చకులకు కిడ్నీ సమస్యలు తలెత్తి ఆపరేషన్ వరకు వెళ్లిందంటే పరిస్థితి ఎంత వరకు వచ్చిందో అర్థం చేసుకోవచ్చు.యాదాద్రి అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలవాల్సిన అర్చకుల సంక్షేమమే నిర్లక్ష్యానికి గురవుతోందని అర్చక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. భక్తులకు కనీస సౌకర్యాల విషయంలో కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. యాదాద్రికి ప్రతి రోజు వేల సంఖ్యలో భక్తులు వస్తున్నప్పటికీ, సరైన బస్టాండ్ నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఎండలో, వర్షంలో రోడ్లపైనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలతో వచ్చే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయి. తాత్కాలిక షెల్టర్లు కూడా సరిపోకపోవడంతో భక్తుల అసహనం రోజు రోజుకూ పెరుగుతోంది. ఒకప్పుడు యాదాద్రి ప్రధాన ఆకర్షణగా ప్రచారం పొందిన 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం ఇప్పుడు పూర్తిగా కనుమరుగైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. భారీ స్థాయిలో ప్రకటించిన ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడం, పనులు ఎక్కడివరకు వచ్చాయో తెలియకపోవడం భక్తులను అయోమయానికి గురిచేస్తోంది. ప్రాజెక్ట్ నిలిచిపోయిందా..? లేక నిధుల కొరతతో వాయిదా పడిందా..? అనే ప్రశ్నలకు అధికారుల వద్ద సమాధానం లేకపోవడం గమనార్హం. యాదాద్రిని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రూపొందించిన "టెంపుల్ సిటీ" ప్రాజెక్ట్ కూడా నత్తనడకన సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భక్తుల కోసం ఆధునిక వసతి గృహాలు, విశ్రాంతి కేంద్రాలు, పార్కింగ్ సముదాయాలు, షాపింగ్ జోన్లు నిర్మిస్తామని ప్రకటించినప్పటికీ, చాలా పనులు ప్రారంభ దశలోనే ఆగిపోయినట్లు కనిపిస్తు న్నాయి. ప్రస్తుతం యాదాద్రికి వచ్చే భక్తులు సరైన వసతి దొరకక ఇబ్బందులు పడుతు న్న పరిస్థితి కొనసాగుతోంది. గతంలో బీఆర్ఎస్

ప్రభుత్వం యాదాద్రిని ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా తీసుకుని వేగంగా అభివృద్ధి పనులు చేపట్టిం దని స్థానికులు గుర్తు చేస్తు న్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, అప్పట్లో ప్రారంభమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా పూర్తికాకపోవడం చర్చనీ యాంశంగా మారింది. ప్రభుత్వం మారితే అభివృద్ధి పనులు ఆగిపోవడం సరికాదని, యాదాద్రి వంటి ఆధ్యాత్మిక కేంద్రాల విష యంలో రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ప్రస్తుతం యాదాద్రిలో నిలిచిపోయిన పనులు పూర్తవుతాయా..? టెంపుల్ సిటీ కల నిజమవుతుందా..? భక్తులకు మెరుగైన వసతులు ఎప్పుడొస్తాయి..? అన్న ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ప్రాజెక్టులపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని స్థానికులు, భక్తులు, వ్యాపార వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. యాదగిరిగుట్ట దేవస్థానానికి సంవత్సరం నర ముందు నుండి ప్రారంభమైన ధర్మకర్తల మండలి వ్యవహారం ఇప్పటికి ఇంకా పూర్తి కాకపోవడం గమనారం.

ఆలేరుపై వివక్ష చూపొద్దు : అఖిలపక్ష కమిటీ

ఎంపీ భువనగిరి కేనా.? ఆలేరు కు ఎంపీ కదా.?

ఆలేరు, మే 22 (ప్రభాతవార్త) :

ఆలేరు పట్టణం నుండి ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా హైదరాబాద్, వరంగల్ ప్రాంతాలకు ప్రయాణిస్తున్నప్పటికీ సరైన రైలు హాల్టింగ్ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అ ఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రం లో అఖిలపక్ష సమావేశంలో నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ఐదేళ్లుగా అ ఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు సికింద్రాబాద్ రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రెండుసార్లు, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. ఇటీవల ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే నిలయంలో రైల్వే జీఎంను కలిసి భువనగిరిలో పలు రైళ్లు ఆపాలని కోరినప్పటికీ, ఆలేరు రైల్వే హాల్టింగ్ అంశాన్ని ప్రస్తావించకపోవడం పక్షపాత వైఖరికి నిదర్శనమని అఖిలపక్ష కమిటీ ఆరోపించింది."ఎంపీ భువనగిరికేనా? ఆలేరుకు ఎంపీ కాదా?" అని ప్రశ్నించిన కమిటీ నాయకులు, ఆలేరు ప్రజల అవసరాలను కూడా సమానంగా పరిగణించి తక్షణమే రైళ్ల హాల్టింగ్ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలేరు ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలని, పట్టణ అభివృద్ధి ప్రజల ప్రయాణ సౌకర్యాల విషయంలో ఎంపీ తక్షణ స్పందన చూపాలని అఖిలపక్ష కమిటీ కోరారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేష్, వడ్డెమాను నరేందర్, ఎం చంద్రశేఖర్, కేమేడీ ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, కుర్షిత్ పాషా, కందుల మధు, కమిటీ కారి అశోక్, మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్

తుర్కపల్లి ,మే 22 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి, పల్లెపహాడ్, తుర్కపల్లి ,గ్రామాల్లోని పిఎసిఎస్ మాదాపురం, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను రైతులను అడిగి తెలుసుకున్నారు లారీలు రోజురోజు ఎక్కువ సంఖ్యలో వస్తే మా ధాన్యం త్వరగా మిల్లులకు పోతాయని రైతులు వేడుకోగా వారికి లారీలు త్వరగా రోజురోజు వచ్చేలా ఏర్పాటు చేస్తామని చెప్పి అక్కడి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి రైతులకు సరియైన మౌలిక వసతులు కల్పించి వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఇన్చార్జిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్ పాల్గొన్నారు

నీకు సీఎం రాకకు భారీ బందోబస్తు

యాదగిరిగుట్ట మే 22 (ప్రభాత వార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నేడు జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో శంకుస్థాపనకు హాజరయ్యే సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమానికి డీఐజీ ఆధ్వర్యంలో డి ఐ జి ఆధ్వర్యంలో ఒక ఎస్పి ఏడు గురు డిఎస్పీలు, 20 మంది సీఐ లు,633 పోలీసులు మొత్తం 700 మంది తో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

లో వోల్టేజ్ సమస్యతో నరకయాతన

నకిరేకల్ పటేల్ నగర్, విద్యానగర్ కాలనీవాసుల ఆగ్రహం

నకిరేకల్, ప్రభాతవార్త, మే 22, నకిరేకల్ పట్టణంలోని పటేల్ నగర్, విద్యానగర్ కాలనీల ప్రజలు తీవ్ర లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. మండుతున్న ఎండల్లో కనీసం ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి నెలకొనడంతో ప్రజలు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. ఇళ్లలో ఏసీలు, కూలర్లు పనిచేయక చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఏఈకి ఫోన్ చేసినా స్పందించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. బిల్లులు మాత్రం సమయానికి వసూలు చేస్తారు.. కానీ సమస్య వస్తే అధికారులు కనిపించరు. కనీసం ఫ్యాన్ కూడా తిరగని పరిస్థితిలో ఎలా బతకాలి? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, లేకపోతే విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

నవ్య మృతి పట్ల సంతాపం తెలిపిన దైద

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 22

చెరువుగట్టు గ్రామానికి చెందిన ఘర్ష శ్రీనివాసరెడ్డి కుమార్తె గడిచి నవ్య అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం. స్వగ్రామానికి తీసుకువచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించింది కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి,వంటపాక నక్షత్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

పంట వ్యర్థాల కాల్చివేతపై రైతులకు అవగాహన

నార్కెట్ పల్లి ప్రభాతవార్త

మే 22 నార్కెట్‌పల్లి మండలం నెమ్మా గ్రామంలో వరి కొయ్యలు మరియు ఇతర పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూమి, వాతావరణానికి కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ అధికారి కే గౌతం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంట అవశేషాలను కాల్చడం వల్ల మట్టిలోని సారవంతమైన పొర ఉష్ణోగ్రత 33.8 సి నుంచి 42.2 సి వరకు పెరిగి, పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు మరియు గుల్లపురుగులు నశిస్తాయని వివరించారు.అలాగే నేలలో కర్బన శాతం తగ్గిపోవడంతో నీటిని నిల్వ చేసుకునే సామర్థం తగ్గుతుందని తెలిపారు. ఒక టన్ను గడ్డి కాల్చినప్పుడు నత్రజని 5.5 కిలోలు, భాస్వరం 2.3 కిలోలు, పొటాష్ 25 కిలోలు, గంధకం 1.2 కిలోల మేర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. సేంద్రియ కార్బన్ పూర్తిగా నశించడంతో పాటు గాలి కాలుష్యం పెరిగి శ్వాసకోశ సమస్యలు, గ్లోబల్ వార్మింగ్‌కు దారితీస్తుందని రైతులకు వివరించారు.పంట వ్యర్థాలను కాల్చకుండా మట్టిలో కలిపి రొటావేటర్‌తో దున్నడం వల్ల పోషకాలు తిరిగి మట్టికి చేరి ఎరువుల అవసరం తగ్గుతుందని తెలిపారు.మట్టి నీటి నిల్వ సామర్థం, నిర్మాణం మెరుగుపడి, మట్టి కోత నివారణతో పాటు సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. కార్బన్ మట్టిలో నిల్వ ఉండడం వల్ల గాలి కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు, రైతులు పాల్గొన్నారు.

కోట్ల ఆదాయం... యాదగిరిగుట్టలో భక్తులకు కష్టాలే

నేటి సీఎం పర్యటనతోనైనా పాలకవర్గం నియామకంపై గ్రీన్ సిగ్నల్ లభించేనా..!

ఆశలన్నీ సీఎం వరాల జల్లుల పైనే

యాదాద్రి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అత్యంత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా అందకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. వేల కోట్ల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టి యాదగిరి గుట్టను అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతామని ప్రభుత్వం ప్రకటిం చినప్పటికీ, టెంపుల్ సిటీ అభివృద్ధి మాత్రం ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయిందన్న అభిప్రాయం భక్తులు, స్థానికులు, వ్యాపార వర్గాల్లో వ్యక్తమవుతోంది. యాదాద్రి దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ప్రత్యేక పాలకమండలి ఏర్పాటు చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గత ఏడాది అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా యాదగిరిగుట్ట దర్శన సమయంలో త్వరలోనే పాలకవర్గం ఏర్పాటు జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు పాలకమండలి ఏర్పాటు కాకపోవడం భక్తుల్లో అసంతృప్తికి కారణమవుతోంది. గత కొన్నేళ్లుగా ఆలయ పరిపాలన పూర్తిగా అధికారుల చేతుల్లోనే కొనసాగుతుండటంతో భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఆశించిన స్థాయిలో అందడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రోజూ వేలాది మంది, పండుగల సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నప్పటికీ, కొండపై పరిస్థితులు మాత్రం ఇంకా సాధారణ స్థాయిని దాటలేదని భక్తులు వాపోతున్నారు. కొండపై భక్తులకు అవసరమైన కనీస దుకాణాలు కూడా సరిపడా లేకపోవడంతో తాగునీరు, మందులు, చిన్నపాటి అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రివేళల్లో కొండపైనే విశ్రాంతి తీసుకునే భక్తులకు తగిన నిద్ర వసతి లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా ప్రకటించిన పుష్కరణి నిర్మాణం ఇప్పటికీ పూర్తికాకపోవడం భక్తులను నిరాశకు గురిచేస్తోంది. తీర్థస్నానాల కోసం ప్రత్యేక పుష్కరణి ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ, అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. అలాగే కళ్యాణ మండపం, సంగీత సేవల మంటపం వంటి సదుపాయాలు లేకపోవడంతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కొండపై 24 గంటల వైద్య సదుపాయం లేకపోవడం అత్యంత ఆందోళనకర అంశంగా మారింది. గుండె, బీపీ, శ్వాస సంబంధిత సమస్యలతో వచ్చే భక్తులకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యాధునిక వైద్య కేంద్రం, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొండపై నిర్మాణంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు కూడా సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్నాయని వ్యాపార వర్గాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు

రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుంచి ప్రత్యక్ష బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో 24 గంటల బస్సు సౌకర్యం లేక కుటుంబాలతో వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పండుగలు, సెలవుదినాల్లో ప్రత్యేక బస్సులు సరిపోక గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. యాదగిరిగుట్టలో కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా ప్రజలకు తలనొప్పిగా మారాయి. పనుల ఆలస్యం కారణంగా ప్రధాన రహదారులపై తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. టెంపుల్ సిటీ అభివృద్ధి పేరుతో చేపట్టిన అనేక ప్రాజెక్టులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తికాకపోవడం, కొన్ని కాలనీల్లో తాగునీటి సమస్యలు కొనసాగడం, రాత్రివేళల్లో వీధిదీపాల కొరత ఉండటం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. పండుగ సమయాల్లో చెత్త నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ కోర్టు భవనం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వంటి ప్రాథమిక పరిపాలనా భవనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని స్థానికులు చెబుతున్నారు. బస్టాండ్ ఎదుట ఖాళీ స్థలంలో భక్తుల కోసం భారీ వసతి సముదాయాలు నిర్మించాలని పలుమార్లు ప్రతిపాదనలు వచ్చినప్పటికీ, అవి ఇంకా ఫైళ్లకే పరిమితమయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ హుండీ ఆదాయం, దర్శన టికెట్లు, ప్రసాదాల విక్రయాలు, వసతి గదుల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ, అదే స్థాయిలో భక్తులకు మౌలిక సదుపాయాలు అందడం లేదన్న విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కేవలం ఆలయ నిర్మాణ వైభవంతో కాకుండా వసతి, రవాణా, వైద్య సేవలు, పారిశుద్ధం, భక్తుల సౌకర్యాలు సమగ్రంగా అభివృద్ధి చేస్తేనే యాదగిరిగుట్ట నిజమైన అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా అవతరిస్తుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత వేగవంతం చేయనున్నట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ జిల్లాస్థాయి సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో రెండో విడత ప్రారంభం కానుందని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పనిచేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. సంక్షేమ ఫలాలు ప్రతి పేదింటికీ చేరేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోందని, అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు బీమా పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు త్వరలో అల్పాహార పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, మధ్యాహ్న భోజన పథకం బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ కలెక్టర్ వెంకారెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణి, వివిధ మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిందు

మోతె, మే 22 ప్రభాత వార్త..

వడదెబ్బపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిందు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని విభళాపురం గ్రామంలో వడదెబ్బ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, దాహం లేకపోయినా తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని, బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ ధరించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలైన అధిక దాహం, తలనొప్పి, అలసట, వాంతులు, చెమటలు తగ్గిపోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. శరీరంలో నీటి లోపం రాకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ద్రావణం ఉపయోగించాలని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏఎన్ఎం ఫణిజా, ఆశ కార్యకర్త శీలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోత్కూర్‌కు పోలీస్ పరిపాలనా కేంద్ర హోదా కల్పించాలి

మోత్కూర్, మే 22 ప్రభాతవార్త

:మోత్కూర్ కేంద్రంగా సీఐ సర్కిల్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేసి పోలీస్ పరిపాలనా ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సమాచార కమిషనర్ డా. వర్రే వెంకటేశ్వర్లును స్థానిక జర్నలిస్టులు కోరారు. శుక్రవారం మోత్కూర్ రహదారి బంగ్లాలో ఆయనకు వినతిపత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ మోత్కూర్ పాత తాలూకా కేంద్రంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు సీఐ సర్కిల్, డీఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు కాకపోవడం విచారకరమన్నారు. మోత్కూర్, గుండాల, ఆత్మకూర్(ఎం), అడ్డగూడూర్ మండలాలకు చెందిన ప్రజలు పోలీస్ పరిపాలనా అవసరాల కోసం భువనగిరి, రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ ప్రాంతాలకు దాదాపు 40 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల ప్రజలపై అదనపు రవాణా భారం పడటంతో పాటు సమయం, ఆర్థిక ఇబ్బందులు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర పోలీస్ సేవలు, కేసుల విచారణలు, పరిపాలనా అవసరాల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగు మండలాల ప్రజల పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా మోత్కూర్‌లోనే సీఐ సర్కిల్, డీఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపై స్పందించిన డా. వర్రే వెంకటేశ్వర్లు ఈ అంశాన్ని పోలీస్ కంప్లైంట్ అథారిటీ చైర్మన్, రాష్ట్ర హోంమంత్రి, డీజీపీ దృష్టికి తీసుకెళ్లి కార్యాలయాల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎస్.ఎన్. చారి, కాయితాల నర్సిరెడ్డి, గుంటి అయిలయ్య, ఆకవరం శ్రీనివాస్ చారి, వారాల రాకేష్, గాదెనబోయిన నాగరాజు, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు